ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5
జనగామ
సోమవారం 15 జూలై 2024



పేదల వైద్యంపై పట్టింపేది?!

వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో అందని వైద్యం



ఎంజీఎంలో వైద్య పరీక్షల కోసం వేచి ఉన్న రోగులు



ఎంజీఎంలోని ఈసీజీ సెంటర్ వద్ద ప్రజల రద్దీ

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, వరంగల్)

పేదల పెద్దాస్పత్రి వరంగల్ ఎంజీఎంను సమస్య ల జబ్బు పట్టి పీడిస్తోంది. ప్రాణాలను అర చేతిలో పెట్టుకుని వచ్చే రోగులకు అస్పత్రిలో అన్ని అగచాట్లే ఎదురవుతున్నాయి. ఎంజీఎంలో ఉచిత మందులు, వైద్య పరీక్షలు ఉత్తమాటే అవుతున్నాయి. టెస్టులకు కిట్లుండవు.. చేసేందుకు వైద్యులుండరు.. అనే పరిస్థితి నెలకొంది. సూది మందు నుంచి సెలైన్ వరకు అన్ని బయట కొనాల్సిన దుస్థితి ఉంది. ఇక ఎంజీఎంలో అన్ని విభాగాల్లో వైద్యుల కొరత వేధిస్తోంది. కార్డియాలజీ, న్యూరో, డెంటల్, ఈఎన్‌టీ తదితర విభాగాల్లో పూర్తిస్థాయిలో వైద్యులు లేకపోవటంతో రోగులకు దేవుడే దిక్కవుతున్నారు. వందల కోట్ల నిధులు వస్తున్నప్పటికీ సౌకర్యాలు మాత్రం మృగ్యమయ్యాయి. పట్టించుకునే వారు లేక వైద్యాధికారుల ఇష్టారాజ్యంగా మారుతోంది.

ప్రైవేటు ల్యాబ్‌లకు పరుగు

ఎంజీఎం అస్పత్రితో పాటు అనుబంధంగా ఏర్పాటు చేసిన కేఎంసీ సూ పర్‌స్పెషాలిటీ అస్పత్రిలోని 21 విభా గాల్లో ప్రజలకు వైద్య సేవలు అందించేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. ప్రతీరోజు సుమారుగా 4వేల మందికి పైగా ఓపీ, ఇపీ రోగులు వస్తున్నారు. అయితే థైరా యిడ్, షుగర్, హెచ్‌ఐవీ, క్యాన్సర్ తదితర వాటి కోసం బయో కెమిస్ట్రీ, మైక్రో కెమిస్ట్రీ టెస్టులు చేసేం దుకు ల్యాబరేటరీల్లో కెమికల్స్ అందుబాటులో లేవు. దీంతో వైద్యం కోసం ఎంజీఎం కు వచ్చే రోగులను పరీక్షల నిమిత్తం ప్రవేటు ల్యాబ్ లకు పంపిస్తున్నారు. ఇదే అదనుగా పరీక్షల పేరుతో రోగుల నుంచి ప్రవే టు ల్యాబ్‌ల్లో అందినకాడికి దోచు కుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గుండె జబ్బులకు సంబం ధించి నిర్వహించేందుకు కనీసం ఐదారు టూడీ ఎకో పరికాలు అవసరం ఉండగా, ఎంజీఎంలో కేవలం రెండు మాత్రమే ఉన్నాయి. ప్రతీ రోజు 50 నుంచి 100మంది వరకు టూడీ ఎకో టెస్టు ల కోసం ఎంజీఎంకు వస్తున్నారు. ఒక్కోసారి 150 మందికి పైగా బాధితులు టెస్టుల కోసం వస్తున్నారు. రెండే టూడీ ఎకో యంత్రాలు ఉండటంతో పాటు కేవలం ఇద్దరే కార్డియాలజీస్టులు ఉన్నారు. వీరిలో ఒకరు సెలవు పెడితే ఇక అంతే సంగతులు. టూడీ ఎకో టెస్టులకు ప్రైవేటు అస్పత్రులను ఆశ్రయించాల్సి వస్తోందని రోగులు ఆందోళన చెందుతున్నారు. అలాగే ఎంజీఎంలో కోట్లాది రుపాయలు వెచ్చించి తెచ్చిన యంత్రాలన్నీ చిన్నపాటి మరమ్మతులు చేయించలేక మూలన పడేస్తున్నారు. ఇందులో గ్యాస్ట్రో డిపార్ట్‌మెంట్‌లో కొలనోస్కోపీ, ఎండో స్కోపీ యంత్రాలు పాడై పనికి రాకుండా పోయాయి. దీంతో జీర్ణ సంబంధిత, మూత్ర సంబంధిత వ్యాధులతో వచ్చే బాధితులకు ఎంజీఎంలో పరీక్షలు నిర్వహించే పరిస్థితి లేకుండా పోయింది. దీంతో బాధితులను ప్రవేటు ల్యాబ్‌లకు టెస్టుల కోసం రెఫర్ చేస్తుండటంతో ఆర్థిక భారంతో సతమతవుతున్నారు.

- పలు విభాగాల్లో వేధిస్తున్న వైద్యుల కొరత
- మందులు కూడా లేక బయట కొనాల్సిన దుస్థితి
- కిట్లు, కెమికల్స్ కొరతతో వివిధ రకాల టెస్టులకు బ్రేక్
- ప్రైవేటు ల్యాబ్‌లకు పంపిస్తున్న వైనం
- ఎంజీఎం అభివృద్ధిపై 8 ఏళ్లుగా జరగని సమీక్ష
- అధికారుల ఇష్టారాజ్యంతో గాడితప్పుతున్న పాలన
- దారి తప్పుతున్న ఆస్పత్రి అభివృద్ధి నిధులు
- జిల్లా పాలకులు, సీఎం దృష్టిపెడితేనే మెరుగైన వైద్యం

మాత్రలు కరువే..

పేదల పెద్దాస్పత్రిలో మాత్రలు కూడా కరువవుతున్నాయి. ఎంజీఎంలో వైద్యం ఉచితమే కానీ.. వైద్య పరీక్షలు, మాత్రలు మాత్రం బయట కొనుక్కోవాలిన పరిస్థితి ఉంది. ఎంజీఎంలో సుమారు 200రకాలకు పైగా మందులు అందుబాటులో ఉండాల్సి ఉంది. అయితే కొన్ని సాధారణ రకాల మందులు మాత్రమే ఎంజీఎం ఔషధ షాపుల్లో ఇస్తున్నారు. మిగతా మందుల కోసం బయట ప్రైవేటు మెడికల్ షాపుల్లో కొనుగోలు చేయాలని సూచిస్తున్నారు. దీంతో వేలాది రూపాయలు మందులకే ఖర్చు అవుతున్నాయని రోగులు వాపోతున్నారు. ఎంజీఎం బడ్జెట్‌లో 20శాతం మందులు కొనుగోలు కోసం ఖర్చు చేసే అవకాశం ఉన్నప్పటికీ వైద్యాధికారుల నిర్లక్ష్యం రోగులకు శాపంగా మారుతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి.

జాడలేని హెచ్‌డీఎస్ కమిటీ

వరంగల్ ఎంజీఎంపై హస్పిటల్ డెవల్‌మెంట్ సొసైటీ (హెచ్‌డీఎస్) పర్యవేక్షణ కొరవడిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఎప్పుడో 8 ఏళ్ల కిందట హెచ్‌డీఎస్ కమిటీ ఎంజీఎం ఆస్పత్రిపై సమీక్ష నిర్వహించింది. ప్రస్తుతం కమిటీ ఉందా లేదా అన్నట్లుగా ఉండటంతో ఎంజీఎంలో పెద్ద సారు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. కనీసం అస్పత్రికి వివిధ టెండర్ల ద్వారా రావాల్సిన అద్దె బకాయిలు కూడా వసూలు చేయలేకపోతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

న్యూరో ఖాళీ.. కార్డియాలజీకి అరకొరే..

ఎంజీఎంతో పాటు అనుబంధంగా ఉన్న కేఎంసీ సూపర్‌స్పెషాలిటీ అస్పత్రిలో సుమారు 21 విభాగాలు ఉన్నాయి. వీటిలో పూర్తి స్థాయిలో వైద్యులు అందుబాటులో లేకపోవటం రోగులకు నరకం కనిపిస్తోంది. పేదలకు దేవాలయంగా భావించే ఎంజీఎంలో వైద్యులు లేక సరైన చికిత్స అందకపోవటంతో దేవుడిపై భారం వేస్తున్నారు. ప్రధానంగా ఎంజీఎంలో న్యూరో డిపార్ట్‌మెంట్ ఖాళీ అయింది. ఈ విభాగంలో కనీసం ఇద్దరు న్యూరో ఫిజీషియన్లు, ఇద్దరు న్యూరో సర్జన్లు విధులు నిర్వహించాల్సి ఉంది. అయితే నాలుగైదు రోజుల వరకు ఒక్కరే డ్యూటీ చేశారు. అయితే ఇటీవల ఆ వైద్యుడికి కూడా పదోన్నతిపై బదిలీ చేయటంలో ప్రస్తుతం ఎంజీఎంలో న్యూరో విభాగంలో డాక్టర్లు లేకపోవ టంతో రోగులు విల విలలాడుతున్నారు. అలాగే కార్డియాలజీలో కూడా ఇదే పరిస్థితి. గుండె సంబంధిత వ్యాధులను పరీక్షించేందుకు ఇద్దరు వైద్యులున్నారు. ఇందులో ఒకరు మాత్రమే డ్యూటీకి వస్తుండగా, మరొకరు మాత్రం ప్రైవేటు అస్పత్రికి పరిమితం అవుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో గుండెను చేతిలో పట్టుకుని ఎంజీఎంలో రోగులు బిక్కుబిక్కుమనే దుస్థితి నెలకొందనే విమర్శలు వినిపిస్తున్నాయి. అలాగే డెంటల్ విభాగంలో నలుగురు వైద్యులు ఉండాల్సి ఉంది. అయితే డెంటల్



ఆక్సిజన్ సిలిండర్‌తో చిన్నారిని టెస్ట్ కోసం ఎత్తుకొని తీసుకెళ్తున్న దృశ్యం

మిగతా 7వ పేజీలో..

షాపింగ్ మార్ట్ పేరిట మోసం

స్థానికుల నుంచి భారీగా డబ్బులు వసూలు

ముఠా గుట్టు రట్టు చేసిన పాలకుర్తి పోలీసులు



పాలకుర్తిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నిందితుడిని చూపుతున్న సీఐ మహేందర్‌రెడ్డి

పాలకుర్తి, జూలై 14: కొందరు వ్యాపారులు ఆన్‌లైన్‌లో పరిచయమైన కేటుగాళ్లను నమ్మారు. అత్యాశకు పోయి లక్షల రూపాయలు ముట్టజెప్పి మోసపోయారు. అసలు విషయం బటయపడ్డాక లబోదిబోమంటూ వాళ్లకోసం దేశమంతా తిరిగారు. ఎక్కడా అడ్రస్ దొరకక పోవడంతో తప్పనిసరి పరిస్థితిలో చివరికి పోలీసులను ఆశ్రయించారు. వారు రంగంలోకి దిగి కీలక నిందితుడిని ఢిల్లీ నుంచి పట్టుకొచ్చి కోర్టుకు రిమాండ్ చేశారు. కేసు వివరాలను ఆదివారం పాలకుర్తి పోలీస్‌స్టేషన్‌లో సీఐ మహేందర్‌రెడ్డి వెల్లడించారు.

గుజరాత్ రాష్ట్రానికి చెందిన పరశురాం రజనీత్‌భాయ్ పాల్‌తో పాటు మరో ఐదుగురు కలిసి 2022లో ఉత్తర భారతదేశంలో కొన్నిచోట్ల 'ఆర్మడ బజార్' పేరుతో షాపింగ్ మార్ట్‌లను స్థాపించారు. ఆయా ప్రాంతాల్లో ఇన్వెస్టర్ల దగ్గర డబ్బులు వసూలు చేసి ఫ్రాంచైసీలు ఏర్పాటు చేశారు. కొంత కాలం తర్వాత అవి దివాళా తీయడంతో నిర్వాహకులను భారీ నష్టం వాటిల్లింది. దీంతో ఎలాగైనా డబ్బులు రికవరీ చేసుకోవాలనే దురుద్దేశంతో పరశురాంరజనీత్ భాయ్ పాల్ ఢిల్లీకి చెందిన భీమ్‌సింగ్‌ను ప్రమోటర్‌గా రంగంలోకి దింపాడు. ఫ్రాంచైసీలు ఏర్పాటు చేస్తామంటూ ఇద్దరు కలిసి కొన్ని ప్రాంతాల్లో ఇన్వెస్టర్ల దగ్గర భారీగా డబ్బులు వసూలు చేశారు. సోషల్ మీడియాను అడ్డాగా ఎంచుకొని పలువురితో చాటింగ్ చేసి ముగ్గులోకి లాగారు. ఈ క్రమంలో పాలకుర్తికి చెందిన ముగ్గురు వ్యక్తులు వారి వలలో పడ్డారు. వారి దగ్గర తలా పది లక్షల చొప్పున మొత్తం రూ.30 లక్షలు వసూలు చేశారు. చివరికి ఫ్రాంచైసీలు ఏర్పాటు చేయకుండానే మాయమయ్యారు. దీంతో బాధితులు ఖంగుతిన్నారు. ఢిల్లీ, గుజరాత్ రాష్ట్రాల్లో నిందితుల కోసం కాల్లరిగేలా తిరిగారు. ఇక లాభం లేదనుకొని చివరికి పాలకుర్తి పోలీసులను ఆశ్రయించారు. కేసు దర్యాప్తు ప్రారంభించిన సీఐ మహేందర్‌రెడ్డి ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి ఢిల్లీకి పంపారు. పథకం ప్రకారం వారు భీమ్‌సింగ్‌ను పట్టుకొని తీసుకొచ్చి జిల్లా కోర్టుకు రిమాండ్ చేశారు. ఇందులో కీలకపాత్ర పోషించిన సీఐ మహేందర్‌రెడ్డితో పాటు ఎస్సై యాకూబ్‌హుస్సేన్, కానిస్టేబుళ్లు నరేష్, సోమేశ్వర్, శ్రావన్, భాస్కర్, రాజ్‌కుమార్, గోపిని వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్, వర్ధన్నపేట ఏసీపీ నర్సయ్య అభినందించారు.

వైద్య శిబిరానికి విశేష స్పందన

570 మందికి ఉచితంగా పరీక్షలు

జనగామ కల్చరల్, జూలై 14: జిల్లా కేంద్రంలో ఆదివారం ఉదయం లయన్స్‌క్లబ్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. హైద్రాబాద్ రోడ్డులో గల ఏకశిల పబ్లిక్‌స్కూల్ ఆవరణలో నిర్వహించిన ఈ శిబిరంలో సాధారణ పరీక్షలతో పాటు ఎముకలు, కీళ్లు, కిడ్నీ, ఊపిరితిత్తులు, నరాలు, చిన్నపిల్లల వ్యాధులు, గుండె జబ్బులు, నేత్ర సంబందిత వ్యాధులకు సంబంధించి 570 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్ ఇంటర్నేషనల్ 320ఎఫ్ జిల్లా గవర్నర్ వెంకట్‌రెడ్డి, ప్రైవేటు ఆస్పత్రుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణ నాయక్ మాట్లాడుతూ శిబిరంలో సేవలందించిన యువ వైద్యులను అభినందించారు. కార్యక్రమంలో పూర్వ జిల్లా గవర్నర్ కన్నా పరశురాములు, ఐఎంఏ జనగామ అధ్యక్షుడు డాక్టర్ ఏ.శ్రీనివాస్, కల్నల్ డాక్టర్ మాచర్ల భిక్షపతి, పలువురు వైద్యులు పాల్గొన్నారు.

మేడారంలో భక్తుల సందడి



వనదేవతలను దర్శించుకుంటున్న భక్తులు

మేడారం, జులై 14 : తాడ్వాయి మండలం మేడారం వనదేవతల సన్నిధిలో ఆదివారం సందడి నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు సమ్మక్క, సారలమ్మ, గోవిందరాజు, పగిడిద్దరాజు గద్దెలను దర్శించుకున్నారు. ముందుగా జంపన్నవాగు వద్ద స్నానాలు ఆచరించి శివసత్తుల పూనకాలతో గద్దెల వద్దకు చేరుకున్నారు. పూలు, పండ్లు, పసుపు, కుంకుమ, సారె చీరలు, కొబ్బరికాయలు బంగారం(బెల్లం), యాట మొక్కులు సమర్పించుకున్నారు. అనంతరం మేడారం పరిసరాల్లో వంటావార్పులు చేశారు. సుమారు 10 వేల మంది భక్తులు అమ్మవార్లను దర్శించుకున్నారని దేవాదాయ శాఖ అధికారులు తెలిపారు.

గంజాయి నియంత్రణపై సీపీ నజర్

- నియంత్రణకు డ్రగ్స్ కంట్రోల్ టీమ్ ఏర్పాటు
- గంజాయి సమాచారం కోసం 8712584473



వరంగల్ క్రైం, జూలై 14: గంజాయి నియంత్రణపై వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ప్రత్యేక దృష్టి సారించారు. వరంగల్‌ను గంజాయి రహిత కమిషనరేట్‌గా మార్చేందుకు నడుంబిగించారు. ఇందులో భాగంగా ఆదివారం డ్రగ్స్ కంట్రోల్ టీమ్ ఏర్పాటు చేశారు. కమిషనరేట్ కేంద్రంగా విధులు నిర్వహించనున్న డ్రగ్స్ కంట్రోల్ టీమ్‌లో ఒక సీఐ, ముగ్గురు ఎస్‌ఐలు, ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్లు, 4 కానిస్టేబుళ్లతో పాటు మరింత మంది సిబ్బంది ఉంటారు. వీరు ట్రైసిటీస్‌తో పాటు కమిషనరేట్ పరిధిలోని గ్రామీణ ప్రాంతాల్లో గంజాయి నియంత్రణకు చర్యలు చేపట్టనున్నారు. ఈ ప్రత్యేక టీమ్‌తో పాటు సమాచారం కోసం ప్రత్యేక నంబర్ ఏర్పాటు చేశారు. గంజాయి సమాచారం తెలిపిన వారికి బహుమతులు ఇస్తామని ప్రకటించారు.

టీమ్ విధులు..

ఈ ప్రత్యేక విభాగం ట్రైసిటీస్‌తో పాటు గ్రామీణ ప్రాంతాల్లో, కాలేజీలు, పాఠశాలలు, ప్రధాన కూడళ్లు, షాపింగ్ మాల్స్‌పై దృష్టి సారించడంతో పాటు రాత్రివేళల్లో గంజాయి వినియోగించేందుకు అనువైన ప్రదేశాలను గుర్తిస్తుంది. దీనికోసం ప్రత్యేక విభాగం స్థానిక పోలీసులతో కలిసి గంజాయి సేవించే ప్రాంతాలపై దాడులు చేస్తుంది. క్రయవిక్రయదారులపై ప్రత్యేక నిఘా పెడతారు. గంజాయి అరికట్టడం ద్వారా గంజాయి మత్తులో జరిగే నేరాలను అదుపు చేస్తుంది. కాగా, పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని గంజాయి నియంత్రణలో తల్లిదండ్రులు సైతం భాగస్వాములు కావాలని ఆయన పిలుపి చ్చారు. మత్తు పదార్థాల రవాణా, విక్రయిస్తున్న, మత్తు పదార్థాలు సేవిస్తున్నట్లు సమాచారం ఉంటే 8712584473 నంబర్‌కు ఫోన్ చేసి చెప్పాలని ఆయన సూచించారు. అధిక మొత్తంలో గంజాయి సమాచారం అందించిన వారికి నగదు పురస్కారం అందచేయడంతోపాటు వారి వివరాలు గోప్యంగా ఉంచుతా మన్నారు. గంజాయి రహిత పోలీస్ కమిషనరేట్ అందరి ప్రధాన లక్ష్యమని అంబర్ కిషోర్ ఝా తెలిపారు.

విచ్చలవిడిగా విక్రయాలు

నగరంలోని పలు విద్యాకేంద్రాలతో పాటు పలు సెంటర్లలో గంజాయి దందా విచ్చలవిడిగా నడుస్తోంది. పొరుగు రాష్ట్రాలైన ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్, రాజమండ్రి మీదుగా నగరానికి గంజాయి చేరుకుంటోంది. కిందటేడు వరంగల్ నగరంలో 417 కిలోల గంజాయి (రూ.1కోటి 4లక్షల 42వేలు) పట్టుకున్నారు. ఈ యేడు ఆరు మాసాల్లో 520 కిలోల గంజాయి (రూ.1కోటి 30లక్షలు) పట్టుకుని నాలుగు రోజుల కిందట పో లీసులు నగర పరిసర ప్రాంతలో దహనం చేశారు. ప్రతీ రోజు ఏదో ఒక ప్రాంతంలో గంజాయి పట్టుకుంటూనే ఉన్నారు. పట్టుబడిన గంజాయిని గమనిస్తే నగరంలో ఏ మేరకు విక్రయాలు జరుగుతున్నాయి.. యువత ఏ మేరకు గంజాయి బారిన పడుతున్నారో అర్థం చేసుకోవచ్చు. ఈ నేపథ్యంలో గంజాయి నియంత్రణను సీపీ అంబర్ కిషోర్ ఝా సవాల్‌గా తీసుకున్నారు.

మిన్నంటిన రోదనలు

- వాజేడులో విషాదఛాయలు
- రోడ్డు ప్రమాదంలో నలుగురి మృతితో కంటతడి పెట్టిన గ్రామస్థులు
- ముగిసిన సత్యనారాయణరాజు, సత్యవతి, నాగరాజు అంత్యక్రియలు
- ఆంధ్రప్రదేశ్‌కు తరలిన అనిత మృతదేహం

8లో..

గ్రామాల్లో పీరీల ఊరేగింపు



కట్య్మారులో ఊరేగిస్తున్న పీరీలు

బచ్చన్నపేట, జూలై 14: మొహర్రంను తెలుగు ప్రాంతాల్లో పీరీలు అంటారు. హసన్, హుసేన్ వీరోచిత పోరాటంలో చేసిన ప్రాణత్యాగాన్ని గుర్తు చేసుకుంటూ గ్రామాల్లో పీరీలను ఊరేగిస్తారు. హిందు-ముస్లింలు కలిసి పాల్గొంటారు. ఇందులో భాగంగా బచ్చన్నపేట మండలంలోని పలు గ్రామాల్లో రాత్రి వేళ ఆలువ చుట్టూ పాటలు పాడుతూ ఆటలు ఆడుతుండగా, ఉదయం వేళ ఇల్లిల్లూ తిరుగుతూ ప్రసాదం అందిస్తూ, కానుకలు స్వీకరిస్తున్నారు. త్యాగానికి గుర్తుగా జరిపేదే మొహర్రమని ముస్లిం పెద్దలు చెబుతున్నారు. పద్నాలుగు శతాబ్దాల క్రితమే ప్రజాస్వామ్యం, మానవ హక్కుల కోసం జరిగిన చరిత్రాత్మక పోరాటమే మొహర్రమని వివరిస్తున్నారు. ఇవి జరిగే పది రోజులు విషాద దినాలే కాని పర్వదినాలు కావన్నారు.

నేడు రైతు భరోసాపై సదస్సు

హనుమకొండ కలెక్టరేట్‌లో కార్యక్రమం

హాజరు కానున్న ఐదురుగు మంత్రులు

250 మంది రైతులకు ఆహ్వానం

హనుమకొండ కలెక్టరేట్, జూలై 14: రైతు భరోసా పథక విధివిధానాలపై సోమవారం హనుమకొండ కలెక్టరేట్‌లో రైతు భరోసా పథకంపై సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్సుకు సంబంధించిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆధ్వర్యంలో పూర్తి చేశారు. రైతు భరోసా పథకంపై వివిధవర్గాల నుంచి వస్తున్న అభిప్రాయాలను సేకరించి రైతు బంధు ఎవరికి ఇవ్వాలనే ఆలోచనతో ముగ్గురు మంత్రులతో మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేశారు. ఈ మంత్రి వర్గ ఉపసంఘం చైర్మన్, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, సభ్యులు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, పంచాయతీ రాజ్‌శాఖ మంత్రి సీతక్క సదస్సుకు హాజరుకానున్నారు. ఈ సదస్సులో రైతుభరోసా విధి విధానాలపై రైతులు, రైతు సంఘాలు, ప్రజా ప్రతినిధులు, ఇతరవర్గాల నుంచి మంత్రి వర్గ ఉపసంఘం అభిప్రాయాలను సేకరించి ప్రభుత్వానికి సమర్పిస్తుంది. కాగా, రైతు భరోసా సదస్సుకు ఉమ్మడి వరంగల్ నుంచి 250 మంది రైతులను ఆహ్వానించారు. ఈ రైతులతో రైతు బంధు పథకం ఎన్ని ఎకరాలకు ఇవ్వాలనే దానిపై చర్చించనున్నారు.

కేజీబీవీని సందర్శించిన జీఈసీవో



కస్తూర్బా పాఠశాలలో వివరాలు తెలుసుకుంటున్న జీఈసీవో గౌసియాబేగం

నర్మెట, జూలై 14 : మండలంలోని మాన్‌సింగ్‌తండాలో ఉన్న కస్తూర్బా పాఠశాలను జీఈసీవో(జెండర్ అండ్ ఈక్విటీ కోఆర్డినేటర్) గౌసియాబేగం ఆదివారం సందర్శించారు. ఇద్దరు ఎనమిదో తరగతి విద్యార్థినులు పాఠశాలలో ఉండడం ఇష్ట లేక ఈనెల 12న అర్థరాత్రి గోడదూకి పారిపోయిన ఘటనపై ఆరా తీశారు. వారు పాఠశాలలో ఉండలేకపోవడానికి గల కారణాలను తెలుసుకున్నారు. ఇబ్బందులు ఉంటే ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు తెలియజేయాలే తప్ప పారిపోవడం సరికాదన్నారు.

మరోసారి ఇలాంటి ప్రయత్నం చేయవద్దని మందలించారు. రాత్రి సమయంలో విద్యార్థుల పట్ల జాగ్రత్తగా ఉండాలని నైట్ డ్యూటీ చేసే ఉపాధ్యాయులకు, సిబ్బందికి సూచించారు. ప్రహరీపై గాజుపెంకలు పెట్టించాలని ఆదేశించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రత్యేకాధికారి రజితకు సూచించారు.

బొగతకు జల(న) కళ

వాజేడు, జూలై 14: ములుగు జిల్లా వాజేడు మండలంలోని చీకుపల్లి అటవీ ప్రాంతంలో ఉన్న తెలంగాణ నయాగరా బొగత జలపాతం కళకళలాడుతోంది. ఆదివారం వారాంత సెలవు కావడంతో వివిధ ప్రాంతాల నుంచి పర్యాటకులు తరలివచ్చారు. ఎత్తయిన కొండలపై నుంచి జాలువారుతున్న జలపాతాన్ని తిలకించి మంత్రముగ్ధులయ్యారు. దాని అందాలను తమ కెమెరాల్లో బంధించారు. సెల్ఫీలతో సందడి చేశారు. జలపాతం వద్ద ఉన్న కొలనులో ఉత్సాహంగా జలకాలాడారు.

రికార్డు స్థాయి ఆదాయం

బొగత జలపాతానికి ఆదివారం రికార్డు స్థాయిలో ఆదాయం సమకూరింది. సుమారు 3.500 మంది పర్యాటకులు రాగా రూ. రూ. లక్ష 18 వేల ఆదాయం వచ్చింది. బొగత జలపాతం వెలుగులోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు ఒక రోజులో ఇంత ఆదాయం సమకూరడం ఇదే ప్రథమమని ఫారెస్టు అధికారులు తెలిపారు. సందర్శకుల టికెట్లతోతోపాటు వాహనాల పార్కింగ్ రుసుముతో కలిపి ఈ ఆదాయం వచ్చిందని వివరించారు. రాష్ట్రంలోనే ప్రధాన పర్యాటక కేంద్రంగా ఉన్న బొగతను శని, ఆదివారాల్లో పర్యాటకులు భారీగా సందర్శిస్తున్నారు.



వాజేడు మండలం బొగత జలపాతం వద్ద పర్యాటకుల సందడి

పోషకాలే కాదు.. లాభాలూ అధికమే

బొప్పాయి సాగుతో అనేక ప్రయోజనాలు



వివరాలు 7వ పేజీలో..

ఆంధ్రజ్యోతి REQUIRES
DTP ఆపరేటర్లు కావలెను
అర్హత : తెలుగు, ఇంగ్లీష్ టైపింగ్ చేయగలగి ఉండాలి
అనుభవం : కమర్షియల్ అడ్వర్‌టైజ్‌మెంట్‌ను QuarkExpress, Photoshop గ్రాఫిక్స్ నందు ఆకర్షణీయంగా (తెలుగు/ ఇంగ్లీషు) డిజైన్, తెలుగు టైపింగ్ చేయగలిగిన డి.టి.పి. ఆపరేటర్లు మడికొండ యూనిట్‌లో పని చేయుటకు కావలెను.
Interested candidates may
Walk-in on 16.07.2024
at Office Premises from 5:00 PM.
Address :
Andhra Jyothi Buildings, Sy.No.1054,
Madikonda, Hanumakonda -506 142.
Contact : 9866572547

చెప్పుల షాపులో మంటలు

హనుమకొండ చౌరస్తాలో షార్ట్ సర్క్యూట్‌తో అగ్నిప్రమాదం

వరంగల్ క్రైం, జూలై 14 : హనుమకొండ చౌరస్తాలోని ఖాదిమ్ చెప్పుల షాపు పైఅంతస్తులో షార్ట్ సర్క్యూట్‌తో అగ్నిప్రమాదం జరిగింది. ఆదివారం కావడంతో షాపు మూసిఉండగా, రాత్రి వేళలో ఒక్కసారిగా షాపులో నుంచి మంటలు వచ్చాయి. గమనించిన స్థానికులు పోలీసులకు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. ట్రాఫిక్ పోలీసులు, ఫైర్ డిపార్ట్‌మెంట్ వారు మంటలు ఆర్పారు. అయితే నష్టం ఎంత అనేది తెలియరాలేదు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పోలీసులు చర్యలు తీసుకున్నారు.



దగ్ధమవుతున్న చెప్పుల షాపు

దొంగతనానికి వచ్చి అనుమానాస్పద స్థితిలో మృతి


మహబూబాబాద్ జిల్లాలో ఘటన

కేసముద్రం (మహబూబాబాద్ జిల్లా), జూలై 14 : మహబూబాబాద్ జిల్లా కేసము ద్రం విలేజి పూలే సెంటర్ బ్రాందీషాపు సమీపంలో ఆదివారం దొంగతనానికి వచ్చిన ఓ వ్యక్తి అదే ఇంట్లో అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. పోలీసులు, గ్రామస్తులు తెలిపిన ప్రకారం... బ్రాందీ షాపు సమీపంలో వల్లందాసు నగేష్ చిన్నకిరాణం షాపుడబ్బాను నడుపుకుంటూ, దానికి వెనుక వైపునే రేకుల ఇంట్లో నివాసం ఉంటున్నాడు. ఈ ఇంట్లోకి మంగళవారం సాయంత్రం ఇదే గ్రామం పెట్రోల్ పంపు సమీపంలో నివాసం ఉంటున్న జిలుకర నాగరాజు(35) దొంగతనానికి వచ్చినట్లు తెలుస్తోంది. అయితే ఏం జరిగిందో ఏమో కాని నాగరాజు విగతజీవిగా ఇంట్లో పడి ఉన్నాడు. ఈ విషయం బయటకు పొక్కగానే పోలీసులు చేరుకొని విచారణ చేపట్టారు. అయితే నగేష్ ఇంటికి నాగరాజు దొంగతనానికి రావడంతో అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు ప్రాథమికంగా పోలీసులు చెబుతున్నారు. పూర్తివివరాలు విచారణ అనంతరం తెలుస్తాయని వారు వెల్లడించారు. ఘటన స్థలాన్ని మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య, ఎస్ఐ వంశీధర్ పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మహబూబాబాద్‌కు తరలించారు. స్థానికుడైన జిలుకర రాఘవులు, మంగమ్మ దంపతులకు ఇద్దరు కుమారులుకాగా, నాగరాజు పెద్ద కుమారుడు. మృతుడికి వివాహం కాగా, రెండేళ్ల క్రితం భార్య అనారోగ్యంతో మృతి చెందింది. గతంలో కారుడ్రైవర్‌గా పనిచేయడి, ప్రస్తుతం ఖాళీగా ఉంటున్నాడు. ఈ విషయంపై రూరల్ సీఐ సర్వయ్య మాట్లాడుతూ నాగరాజు మృతి చెందిన ఇంటియజమాని వల్లందాసు నగేష్‌ను అదుపులోకితీసుకుని విచారిస్తున్నట్లు తెలిపారు. తదుపరి విచారణలో పూర్తివివరాలు వెల్లడిస్తామని చెప్పారు.



నాగరాజు మృతదేహం

SUPER HIT నేడే చూడండి



సుదర్శన్ 35ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15
టికెట్ ధర: 175/-, 110/-, 55/-

మల్లిఖార్జున 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
మెగా 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 10.45,2.30,5.45,9.30
అర్జున్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.00,2.30,6.00,9.30
రాజధాని డీలక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.30,6.00,9.30
సాయిరంగ 70 - మియాపూర్ 11.00,2.15,6.00,9.15
రాజ్యలక్ష్మి 70ఎంఎం - ఉప్పల్ 10.45,2.30,6.15,10.00
వైజయంతి ఎ/సి - నాచారం 10.30,2.00,5.30,9.00

ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 7.40,8.00,8.30,12.05, 11.35,3.10,6.55,7.15, 10.45 తమిళ్ : 9.15, 7.10 హిందీ: 10.15pm
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 8.15,8.40,11.50,12.05 3.25,6.40,7.15,10.15 10.30 తమిళ్ : 3.40pm
సినీమార్ట్ - ఆర్.సి.పురం 8.25,11.55,3.30,7.05,10.40
సినీ ప్లానెట్ - కొంపల్లి 8.45,12.15,3.45,6.55,10.45
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 8.45,12.15,3.45,6.55,10.45
ఏషియన్ రాధిక - కాప్రా 9.00,12.25,3.50,7.15,10.40
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 8.45,12.15,3.45,7.15,10.40
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 8.20,11.50,3.30,7.15,10.55
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 7.00,10.40,2.15,5.45,9.15
షా షహెన్‌షా - చింతల్ 7.00,11.00,2.45,6.30,10.15
లక్ష్మీకళ - మూసాపేట్ 7.00,10.40,2.30,6.15,10.00
జె.పి.సినిమాస్ - చందానగర్ 8.30,12.00,3.25,6.55,10.25
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ బిగ్ స్క్రీన్ : 9.00, మల్టీప్లెక్స్ : 9.25,12.40,4.00,7.20, 10.40, తమిళ్ : 9.15, 9.20, 12.35,3.55,7.15,10.35
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 9.00,10.45,12.45,2.30 6.15,6.45,10.00,10.30
ఎం.పి మాల్ - కాచిగూడ 11.00,2.50,6.35,10.20 హిందీ : 10.00,5.40,9.30
జిఎస్ఎమ్ - మదీనగూడ 9.15,10.00,11.15, 12.45,3.00,4.25,6.45, 7.05,10.30,10.40 తమిళ్ : 3.20,10.50
వెక్టెస్ సత్య - కవాడిగూడ 9.00,10.35,12.50,2.20 4.25,6.00,7.00,9.50,10.50 హిందీ : 10.00,4.15,10.40
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 9.00,10.45,1.30,2.30 6.15,7.00,10.00,10.50
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.45,11.45,2.30, 6.15,10.00,11.00
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.00,10.45,11.55, 2.30,3.40,6.15,7.25, 10.00,10.30,11.10 తమిళ్ : 4.15pm హిందీ : 11.10,6.55,10.30
ఆర్.కె. - బంజారాహిల్స్ 9.00,11.45,3.30,7.15,11.00
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 9.20,10.20,1.05,4.35 7.15,7.35,10.20,11.20
గలేరియా - పంజాగుట్ట 9.30,11.25,1.10,3.10 4.25,6.55,7.25,10.40,11.10
ఐకాన్ - హైటెక్‌సిటీ 9.15,10.15,1.20,3.30 7.15,10.45,11.00
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 9.20,10.20,1.05,4.35 7.15,7.35,11.10,11.20 హిందీ: 10.30,6.15,9.50
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 9.20,10.20,1.05,3.00,4.35 6.45,7.35,10.20,11.20
ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి 9.15,11.00,2.45,3.30,7.15, 11.00 తమిళ్ : 10.15pm
ఆట్రియమ్ - గచ్చిబౌలి 9.15,10.00,1.00,4.30 7.15,10.45,11.00
ఎస్‌2 నోము - మల్లాపూర్ 10.45,11.45,2.30, 6.15,10.00,11.00
మూవీమ్యాక్స్ - మౌలాలి 8.30,12.00,3.30,7.00,11.00
తమిళ్ : 9.30,4.30,11.30
మూవీటైమ్ - అమీర్‌పేట 9.00,12.30,4.00,7.30,10.55
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 9.00,12.30,4.00,7.30,10.55
ప్రైమ్‌మాల్ - సనత్‌నగర్ 9.00,12.30,4.00,7.30,10.55
మంజీరామాల్ - కూకట్‌పల్లి 9.00,12.25,4.00,7.35 11.10 తమిళ్ : 7.15pm
పి.పి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 9.00,12.25,4.00, 7.35,11.10 తమిళ్ : 9.30,7.40,11.05
మంత్రామాల్ - అత్తాపూర్ 9.00,12.25,4.00,7.35, 11.10 తమిళ్ : 7.00pm
సుధా - శాలిబండ 9.00,12.25,4.00,7.35, 11.10 తమిళ్: 7.10,10.45
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 9.00,12.25,4.00,7.35, 11.10 తమిళ్ : 9.30,11.15
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 11.00,12.00,3.20, 7.00,10.00,11.00
సినిమాస్ - బాలానగర్ 11.00,12.00,3.20, 7.00,10.00,11.00
సినిమాస్ - చందానగర్ 11.00,12.00,3.20. 7.00,10.00,11.00
సినీటౌన్ - మియాపూర్ 9.30,12.00,3.40,7.20,11.00
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 9.30,12.00,9.40,7.20,11.00
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 8.30,12.00,3.30,7.10,10.40
టివోలి - సికింద్రాబాద్ 8.45,12.10,3.40,7.10,10.40
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 8.00,8.15,11.45,3.15,6.45,9.15
అపర్ణ వన్ - నల్లగండ్ల 9.00,10.00,12.30,1.25,4.00 4.10,7.05,7.30,10.55,11.00

వెంకటరమణ పద్మావతి - కాచిగూడ 10.30,9.30
జగదాంబ 70 - ఘట్‌కేసర్ 11.00,6.30
రామకృష్ణ 35ఎంఎం - అబిడ్స్ 11.00,2.30,6.00,9.30
శ్రీ కృష్ణ 70 ఎ/సి - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
అంజలి 70ఎంఎం - సికింద్రాబాద్ 10.45,2.15,6.00,9.30 (టికెట్ ధర: 150/-, 100/- 50/-)
BR హైటెక్ - మాదాపూర్ 10.45,2.30,6.15,10.00
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ 11.15,2.45,6.30,10.00
సంతోష్ 70 - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
తాళ్కూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00
విజేత 70 ఎ/సి - బోరబండ 11.00,2.15,6.00,9.15
సంపూర్ణ ఎ/సి - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00
సూపర్ 70 ఎ/సి - బాలాపూర్ 11.15,2.15,6.15,9.15
రంగ 70ఎంఎం ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
శ్రీలక్ష్మి క.మం ఎ/సి - అల్వాల్ 11.00,2.30,6.15,9.45
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.30,6.00,9.30
వెంకటసాయి 70ఎంఎం - కీసర 11.00,2.00,6.00,9.00
SVC సంగీత 70 - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00
శ్రీసాయిపూజా 70 - సూరారం 11.00,2.00,6.00,9.00
SVC ఈశ్వర్ 70 - అత్తాపూర్ 10.45,2.30,6.30,10.15
శ్రీప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 10.45,2.30,6.15,10.00
స్వప్న 70ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,5.50,9.00
SVC శ్రీలక్ష్మి ఎ/సి - కర్మన్‌ఘాట్ 11.00,2.45,6.30,10.15
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00
SVC శివశక్తి 70ఎంఎం - కాప్రా 11.00,2.30,6.00,9.30
శివరంజని 70ఎంఎం - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.40,6.25,10.00
వెంకటేశ్వర 70ఎంఎం - తూప్రాన్ 11.00,2.00,6.00,9.00
శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ 11.00,2.30,6.00,9.30
వెంకటేశ్వర 70ఎంఎం - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 2.30,10.00
రాఘవేంద్ర 70ఎంఎం - బిబినగర్ 11.00,2.00,6.00,9.00
శెట్టి సినిమాస్ ఎ/సి - చౌదరిగూడ 11.00,2.00,6.00,9.00

GLOBAL CINEMAS RELEASE

ఈనెల 19న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్ | ఆర్.కె. - బంజారాహిల్స్ | ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి
సినీ ప్లానెట్ - కొంపల్లి | ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ | ఆట్రియమ్ - గచ్చిబౌలి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ | గలేరియా - పంజాగుట్ట | ఎస్‌2 నోము - మల్లాపూర్
జె.పి.సినిమాస్ - చందానగర్ | ఐకాన్ - హైటెక్‌సిటీ | జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ | జిఎస్ఎమ్ - మదీనగూడ
ఫోరం మాల్ - కూకట్‌పల్లి | పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ | వెక్టెస్ సత్య - కవాడిగూడ
ఎస్‌2 ఎ/సి - వరంగల్ | గీతా 70 - నిజామాబాద్ | సినిమాస్ - ఆర్మూర్
శ్రీదేవి 70 - హన్మకొండ | వేణుమాల్ - నిజామాబాద్ | తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - కరీంనగర్ | GHR కాంప్లెక్స్ - కోదాడ | మరియు మీ అభిమాన థియేటర్లలో

NTR CINEMAS 9030161717

SUPER HIT నేడే చూడండి



వరంగల్
పివిఆర్ యస్‌2 - వరంగల్, ఏషియన్ జెమిని - వరంగల్, రాధిక 70 ఎ/సి - వరంగల్, వెంకట్రామ ఎ/సి - వరంగల్, ఏషియన్ శ్రీదేవి - హన్మకొండ, ఏషియన్ అశోక - హన్మకొండ, శాంభవి ఎ/సి - కాజీపేట్, దేవి 70 ఎ/సి - జనగాం, సూర్యకళామందిర్ - మహబూబాబాద్, కాకతీయ ఎ/సి - పరకాల, ఆనంద్ ఎ/సి - భూపాలపల్లి, అశ్విని కళామందిర్ - తొర్రూర్, జయశ్రీ 70 ఎ/సి - నర్సంపేట్, తిరుమల ఎ/సి - ములుగు, శాంతి 70 ఎ/సి - మరిపెడ, సూర్యకళామందిర్ - నేక్కొండ, వెంకటేశ్వర - ఏటూర్‌నాగారం, విబికె మూవీమ్యాక్స్ - చేర్యాల, మోహన్ 70 ఎ/సి - కేసముద్రం, భారతీయ - వర్ధన్నపేట్, మహాలక్ష్మి - స్టేషన్‌ఘన్‌పూర్, శ్రీలక్ష్మి 70 ఎ/సి - డోర్నకల్

ఖమ్మం
శ్రీనివాస ఎ/సి - ఖమ్మం, సాయిరామ్ ఎ/సి - ఖమ్మం, పూర్ణ 70 ఎ/సి - కొత్తగూడెం, వెంకటేశ్వర - పాల్వంచ, విజయభాస్కర్ ఎ/సి - భద్రాచలం, సాయిబాలాజీ - సత్తుపల్లి, కళాంజలి ఎ/సి - ఇల్లందు, లక్ష్మీశ్రీనివాస ఎ/సి - మధిర, సీతారామ ఎ/సి - మణుగూర్, లక్ష్మీశ్రీనివాస - అశ్వరావుపేట, వాసవి 70 ఎ/సి - వైరా, శ్రీదుర్గ కళామందిర్ - బోనకల్, రఘునీశ్వర్‌ప్యాలెస్ ఎ/సి - చెర్ల, లక్ష్మీనరసింహ ఎ/సి - ఎన్కూర్, లక్ష్మీ సినీప్లెక్స్ ఎ/సి - కల్లూరు, వెంకటరమణ ఎ/సి - తాల్లాడ, బాలాజీ ఎ/సి - దమ్మపేట్, సాయిబాలాజీ - నేలకొండపల్లి

కరీంనగర్
సాయికృష్ణ - కరీంనగర్, SVC ప్రతిమా - కరీంనగర్, ముక్తా ఎ2 ఎ/సి - కరీంనగర్, బాలాజీ ఎ/సి - జగిత్యాల, శ్రీనివాస ఎ/సి - గోదావరిఖని, విమల్ 70 ఎ/సి - సిరిసిల, అన్నపూర్ణ ఎ/సి - జమ్మికుంట, శివరామకృష్ణ - వేములవాడ, అన్నపూర్ణ - హుజూరాబాద్, లక్ష్మీ 70 ఎ/సి - మెట్‌పల్లి, లక్ష్మీ 70 ఎ/సి - కోరుట్ల, వికెఎం ఎ/సి - హుస్నాబాద్, శ్రీరామ ఎ/సి - సుల్తానాబాద్, యస్‌ఆర్ శ్రీనివాస - మంథని, రాజాశ్రీ ఎ/సి - రాయికల్, శ్రీనివాస ఎ/సి - చొప్పదండి

నిజామాబాద్
దేవి ఎ/సి - నిజామాబాద్, నటరాజ్ ఎ/సి - నిజామాబాద్, రీతా ఉమాప్రసాద్ - నిజామాబాద్, పివిఆర్ వేణు - నిజామాబాద్, ప్రియా డీలక్స్ ఎ/సి - కామారెడ్డి, దర్శన్ 70 ఎ/సి - కామారెడ్డి, మహేశ్వరి ఎ/సి - బాన్సువాడ, పివిఆర్ సినిమాస్ - ఆర్మూర్, బృందావన్ ఎ/సి - ఆర్మూర్, సుదర్శన్ ఎ/సి - భీమ్‌గల్, వెంకటేశ్వర ఎ/సి - దర్పల్లి, వెంకటేశ్వర ఎ/సి - పిట్లం, పరమేశ్వరి - బిచుకుంద, రామ్‌ప్రతాప్ - నాగిరెడ్డిపేట్

మహబూబ్‌నగర్
ఎవిడి తిరుమల - మహబూబ్‌నగర్, వెంకటేశ్వర - మహబూబ్‌నగర్, రామకృష్ణ ఎ/సి - షాద్‌నగర్, శ్రీనివాస 70 ఎ/సి - వనపర్తి, SVC సినిమాస్ - గద్వాల్, శ్రీరమణ ఎ/సి - నాగర్‌కర్నూల్, సత్యలక్ష్మి ఎ/సి - అచ్చంపేట్, మనోహర్ - నారాయణపేట్, పరమేశ్వరి ఎ/సి - కొత్తకోట, దేవి 70 ఎ/సి - జడ్చర్ల, అశోక 70 ఎ/సి - కల్వకుర్తి, రాఘవేంద్ర ఎ/సి - మక్తల్, శ్రీమాధవ్ ఎ/సి - ఐజా, వెంకటేశ్వర ఎ/సి - ఆమన్‌గల్, వనయరాంభ - ముక్తిపాడు, వెంకటేశ్వర ఎ/సి - కొల్లాపూర్, రాఘవేంద్ర ఎ/సి - దేవరకద్ర, శ్రీనివాస 70 ఎ/సి - కద్తాల్, వెంకటేశ్వర ఎ/సి - పెబ్బేర్

నల్గొండ
నటరాజ్ ఎ/సి - నల్గొండ, రాఘవ ఎ/సి - మిర్యాలగూడ, విట్రోప్ ఎ/సి - మిర్యాలగూడ, రంగ 70 ఎ/సి - కోదాడ, జిహెచ్‌ఆర్ ఎ/సి - కోదాడ, విష్ణురామ్ ఎ/సి - కోదాడ, ఏషియన్ తిరుమల - సూర్యాపేట్, అలంకార్ ఎ/సి - సూర్యాపేట్, భద్రాద్రి 70 ఎ/సి - భువనగిరి, మనోజ్ ఎ/సి - దేవరకొండ, శ్రీనివాస ఎ/సి - నకిరేకల్, వివి రామ్‌రాజ్ - తిరుమలగిరి, సత్యనారాయణ - చండూర్, వెంకటరామ - నేరేడ్‌చర్ల, శ్రీనివాస - హుజూర్‌నగర్, అచ్చిరెడ్డి ఎ/సి - హాలియా, వెంకటేశ్వర ఎ/సి - వలిగొండ, విజయలక్ష్మి ఎ/సి - నాంపల్లి, లక్ష్మి ఎ/సి - యాదగిరిగుట్ట, పద్మావతి ఎ/సి - దామరచర్ల, లక్ష్మి 70 ఎంఎం ఎ/సి - మోత్కూర్, సుజన 70 ఎ/సి - చిట్యాల

ఆదిలాబాద్
నటరాజ్ డీలక్స్ - ఆదిలాబాద్, SVC జెమిని - మంచిర్యాల, తిరుమల 70 ఎ/సి - నిర్మల్, బాలాజీ ఎ/సి - బెల్లంపల్లి, కమల 70 ఎ/సి - భైంసా, రాఘవేంద్ర ఎ/సి - జైన్నారం, మహానంద - లక్సెట్టిపేట్, శ్రీనివాస ఎ/సి - చెన్నూర్

మెదక్
సాయిదత్త 70 ఎ/సి - మెదక్, మోహన్ ఎ/సి - జహీరాబాద్, సినీమ్యాక్స్ - జహీరాబాద్(హిందీ), శ్రీనివాస 70 ఎ/సి - సిద్దిపేట్, వెంకటేశ్వర ఎ/సి - సిద్దిపేట్, సాయిడీలక్స్ ఎ/సి - నర్సాపూర్, మహేశ్వరి ఎ/సి - సదాశివపేట్, సంతోష్ 70 ఎ/సి - గజ్వేల్, రుక్మిణి/నటరాజ్ - సంగారెడ్డి, శ్రీనివాస ఎ/సి - దుబ్బాక, వెంకటేశ్వర - నారాయణఖేడ్

రంగారెడ్డి
శ్రీ తిరుమల ఎ/సి - తాండూర్, లక్ష్మి 70 ఎ/సి - తాండూర్, సినీమ్యాక్స్ ఎ/సి - వికారాబాద్, వెంకటేశ్వర ఎ/సి - చేవెళ్ళ, సాయిబాబా - శంకర్‌పల్లి

రాయచూర్
మురళీ ఎ/సి - రాయచూర్, పద్మనాభ ఎ/సి - రాయచూర్, కనకదుర్గ ఎ/సి - గంగావతి, శరణబసవేశ్వర - సింధనూర్, స్టార్ సినిమాస్ - శ్రీరామ్‌పూర్ జంక్షన్, మల్లికార్జున ఎ/సి - మాన్వి, లక్ష్మి 70 ఎ/సి - కర్టగి, భారత్ ఎ/సి - దేవ్‌దుర్గ్, లక్ష్మీటాకీస్‌ప్యాలెస్ - దేశాయ్‌క్యాంప్, శివశక్తి 70 ఎ/సి - కొప్పల్

GLOBAL CINEMAS RELEASE

FAMILY ENTERTAINMENT విజయవంతమైన 4వ వారం




శ్రీరామ 70ఎంఎం ఎ/సి - వనపర్తి
భువనేశ్వరి 70ఎంఎం ఎ/సి - ఐజా
పరమేశ్వరి 70ఎంఎం ఎ/సి - కొత్తకోట
తిరుమల 70ఎంఎం ఎ/సి - గజ్వేల్
నేషనల్ 70ఎంఎం ఎ/సి - కల్వకుర్తి

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | జిఎస్ఎమ్ - మదీనగూడ
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | పి.పి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి | ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్

PARAM JYOTHI FILMS 9848028739

ఈనెల 19న బ్రహ్మాండమైన విడుదల



వెంకటసాయి 70ఎంఎం ఎ/సి - కీసర

SAI VUSUVAL HOUSE 9849153511/7013388396

ఈనెల 19న బ్రహ్మాండమైన విడుదల



SRI VIJAYA FILMS

100% FAMILY ENTERTAINMENT HIT SUPER HIT



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.30,6.00,9.30

ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.20pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 4.10pm
లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్ 2.50pm
జె.పి.సినిమాస్ - చందానగర్ 4.10pm
జిఎస్ఎమ్ - మదీనాగూడ 2.05pm
వెక్టెస్ సత్య - కావాడిగూడ 11.25am
మూవీమ్యాక్స్ - మౌలాలి 11.15am
గలేరియా - పంజాగుట్ట 1.15pm
ఫోరంమాల్ - కూకట్‌పల్లి 4.40pm

ఎస్‌2 ఎ/సి - వరంగల్ | వేణుమాల్ - నిజామాబాద్ | పరమేశ్వరి 70 - కొత్తగూడెం | శ్రీనివాస 70 - సిద్దిపేట
శ్రీదేవి 70 - హన్మకొండ | GHR కాంప్లెక్స్ - కోదాడ | నటరాజ్ 70 - సంగారెడ్డి | దర్శన్ 70 ఎంఎం - కామారెడ్డి
శ్రీనివాస - కరీంనగర్ | సినిమాస్ - ఆర్మూర్ | వెంకటేశ్వర 70 - మంచిర్యాల | తిరుమల 70 - కరీంనగర్
రీతా 70 - నిజామాబాద్ | తిరుమల - మహబూబ్‌నగర్ | దుర్గ క.మం - జగిత్యాల | సిఎమ్ఎస్ 70 - నల్గొండ | రామ 70 ఎ/సి - వనపర్తి

SUCHIN CINEMAS 9030161717

UNANIMOUS EPIC BLOCKBUSTER
విజయవంతమైన 3వ వారం

తగ్గించబడిన టికెట్ రేట్స్
మల్టీప్లెక్స్: 295/-, 350/-, సింగిల్ స్క్రీన్స్: 175/-,110/-, 50/-



సంధ్య 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ (3D) 11.00,2.30,6.00,9.30
తారకరామ ఎ/సి - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
భ్రమరాంబ 70ఎంఎం - కూకట్‌పల్లి 11.30,2.45,6.30,9.45
రామకృష్ణ 70ఎంఎం - అబిడ్స్ 11.15,2.30,6.00,9.30
జ్యోతి 70ఎంఎం - ఆర్.సి.పురం 11.00,2.15,6.00,9.15
భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల 11.00,2.15,6.15,9.30

తెలుగు 2D
ఇంద్రనాగేంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 10.45,2.30,6.10,10.00
మహాలక్ష్మి ఎ/సి - కొత్తపేట 11.05,2.45,6.30,10.10
సుష్మ 70 ఎ/సి - వనస్థలిపురం 10.45,2.15,5.45,9.15
ముకుంద్ 70 - మేడ్చల్ 11.00,2.30,6.00,9.30
శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.30,6.00,9.30
జగదాంబ - ఘట్‌కేసర్ 2.45,10.15
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.15,5.45,9.00
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.15,5.45,9.15
తాళ్కూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.30,6.00,9.30
ఆరాధన 70ఎంఎం ఎ/సి - తార్నాక 11.00,2.30,6.00,9.30
అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్ 10.30,2.00,5.30,9.00
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,6.30
గోకుల్ 70ఎంఎం - ఎర్రగడ్డ 11.00,2.15,6.00,9.30
నర్తకి 70ఎంఎం ఎ/సి - అల్వాల్ 11.00,2.30,6.00,9.30
గణేశ్ 70ఎంఎం - శంషాబాద్ 11.15,2.15,6.00,9.00
శ్రీకృష్ణ 70ఎంఎం - ఉప్పల్ 11.00,2.30,6.00,9.30
స్వప్న 70ఎంఎం - కాటేదాన్ 11.00,2.15,6.00,9.15

తెలుగు 3D
వెంకటరమణ/పద్మావతి 70 - కాచిగూడ 2.15,6.00
సెన్సేషన్ సన్‌షైన్ 70 - ఖైరతాబాద్ 11.30,3.00,10.00
జగదాంబ 70 - ఘట్‌కేసర్ 2.45,10.15

హిందీ 3D
వెంకటరమణ/పద్మావతి 70 - కాచిగూడ 11.00am

ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 9.00,11.35,2.55,6.45, 10.05,10.20 హిందీ : 1.05, 10.25 తెలుగు (3D) : 11.35,6.30
అపర్ణ వన్ - నల్లగండ్ల 10.10,10.45,12.20,1.30, 3.50,4.15,7.40,10.35, 11.10 హిందీ : 11.15pm
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 9.00,11.40,3.10,7.00, 7.15,10.45,10.30 హిందీ: 4.00pm తెలుగు (3D) : 10.30pm
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 9.25,12.45,7.20 హిందీ : 4.05,10.40 తెలుగు (3D) : 12.20,3.40,7.05,10.30
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 11.00,12.30,4.15,6.55, 10.40 హిందీ : 10.20pm
ఎం.పి మాల్ - కాచిగూడ 1.50,3.00,10.30 హిందీ: 11.15,6.45
జిఎస్ఎమ్ - మదీనగూడ 10.30,2.10,3.20,5.55, 7.00,9.40,10.40 హిందీ: 10.20,10.30
వెక్టెస్ సత్య - కవాడిగూడ 10.45,2.30,6.15,10.00 హిందీ: 10.10,4.25,10.40
అశోకా వన్ మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.45,2.30,3.20, 6.15,10.00,10.40
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.00,2.45,6.30,10.15 హిందీ: 3.30,7.15
ఫోరం మాల్ - కూకట్‌పల్లి తెలుగు (3D) : 10.30,11.30, 1.25, 3.15,7.00,7.35, 10.45 హిందీ: 10.00,11.20
సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.25,12.40,12.50,3.25, 7.30,10.25,10.35 తెలుగు (3D) : 4.20,7.40
సినీ ప్లానెట్ - కొంపల్లి 9.45,12.30,3.50,4.10,7.20 10.35 తెలుగు (3D) : 1.20pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 9.50,12.20,12.45,3.15 4.10,7.20,10.20,10.30 తెలుగు (3D) : 7.30pm
ఏషియన్ రాధిక - కాప్రా 9.45,12.50,4.25,7.25, 10.50 తెలుగు (3D) : 1.20pm
ఆర్.కె. - బంజారాహిల్స్ తెలుగు (3D): 11.00,2.45,6.30, 10.15 హిందీ: 4.05pm
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ తెలుగు (3D) : 9.35,1.20,4.05, 7.25,11.10 హిందీ: 10.50pm
గలేరియా - పంజాగుట్ట 3.50,11.20 హిందీ: 10.00, 7.35 తెలుగు (3D) : 9.35, 1.20,7.25,11.10
ఐకాన్ - హైటెక్‌సిటీ తెలుగు (3D) : 10.00,12.50, 4.05,4.30,7.05,10.50
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ తెలుగు (3D) : 10.40,11.25, 3.10,4.55,6.55,10.40 హిందీ: 10.00,10.50
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ తెలుగు (3D) : 9.35,1.20,4.05, 7.25,11.10 హిందీ: 11.15,10.50
ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి తెలుగు (3D) : 11.30,3.15, 3.45,6.30,7.00,10.45
ఆట్రియమ్ - గచ్చిబౌలి 1.05,4.25 తెలుగు (3D) : 10.05,12.50,7.05,10.50
ఎస్‌2 నోము - మల్లాపూర్ 3.30,7.15 తెలుగు (3D) : 11.00,2.45,6.30,10.15
మూవీటైమ్ - అమీర్‌పేట 12.30,7.30 హిందీ: 9.00, 4.00,10.55 తెలుగు (3D): 10.00,3.30,7.00,10.30
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 9.00,4.00,10.45 హిందీ: 12.30,7.30 తెలుగు (3D): 12.00,3.30,7.00,10.30
ప్రైమ్‌మాల్ - సనత్‌నగర్ హిందీ:9.30,7.00 తెలుగు(3D): 10.00,3.30,7.00,10.30
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 9.45,12.30,3.50 7.45,10.30 తెలుగు (3D) : 3.30,7.20
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.20,12.30,3.35 6.45,7.20,10.20 తెలుగు (3D) : 1.00,10.30
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.00,9.15
షా షహెన్‌షా - చింతల్ 11.00,2.15,6.00,9.45
లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్ 11.00,2.30,6.15,9.30 తెలుగు(3D) : 2.45,9.30
మంజీరామాల్ - కూకట్‌పల్లి తెలుగు (3D) : 9.10,12.35,4.10, 7.45,11.20 హిందీ (3D) : 7.35pm
పి.పి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 12.55,11.15 తెలుగు (3D) : 9.10,12.35,4.10,7.45,11.20 హిందీ (3D) : 10.00,11.00
మంత్రామాల్ - అత్తాపూర్ హిందీ : 12.55,7.40 తెలుగు (3D): 9.10,12.35,4.10,7.45,11.20 హిందీ (3D) : 10.15,7.25,11.00
సుధా - శాలిబండ తెలుగు (3D) : 9.10,12.35, 4.10, 7.45 ,11.20 హిందీ (3D) : 1.10,4.50,11.10
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 12.55,7.40 తెలుగు (3D) : 9.10,12.35,4.10,7.45,11.20 హిందీ (3D) : 10.45,10.50
టివోలి - సికింద్రాబాద్ 9.00,12.20,3.50,7.20, 10.50 హిందీ: 1.15,4.45, 10.30 తెలుగు (3D) : 4.20pm
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 3.40,7.20 తెలుగు (3D) : 11.40,2.40,6.20,10.40
సినిమాస్ - బాలానగర్ 3.40,7.20 తెలుగు (3D) : 11.40,2.40,6.20,10.40
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 4.00pm తెలుగు (3D) : 11.20,3.00,6.40,10.20
సినీటౌన్ - మియాపూర్ 4.00pm తెలుగు (3D) : 11.20, 3.00,6.40,10.20
సినిమాస్ - చందానగర్ 3.40,7.20 తెలుగు (3D) : 11.40,2.40,6.20,10.40
జె.పి.సినిమాస్ - చందానగర్ 10.15,12.20,3.15,4.10 7.20,10.20,10.30 తెలుగు (3D) : 12.50,7.30
మూవీమ్యాక్స్ - మౌలాలి 11.30,3.00,6.30, 10.45 తెలుగు (3D) : 9.00,12.30,4.00,7.30, 11.20 హిందీ: 12.45,7.45
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 12.00,4.00,7.30 తెలుగు (3D) : 11.00,2.45,6.30,10.15
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 11.30,3.00,6.30,10.00

GLOBAL CINEMAS RELEASE

సీపీని కలిసిన ఎస్‌ఐలు


సీపీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎస్‌ఐలు

వరంగల్ క్రైం, జూలై 14: ఇటీవల ఎస్‌ఐలుగా పదోన్నతి పొంది స్పెషల్ బ్రాంచ్‌కు కేటాయించబడిన ఎస్‌ఐలు ఆదివారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝాను మర్యాద పూర్వకంగా కలిశారు. సీపీని కలిసిన వారిలో నజీర్, సారంపాణి, రమేశ్ ఉన్నారు. పోలీస్ శాఖ ప్రతిష్ట పెంచే విధంగా సేవలందించాలని సీపీ అంబర్ కిషోర్ ఝా ఎస్‌ఐలకు సూచించారు.

నేడు నగరంలో జగన్నాథ రథయాత్ర

▸▸ వరంగల్, హనుమకొండలో హరికీర్తనలతో శోభాయాత్ర


సమావేశంలో మాట్లాడుతున్న ఇస్కాన్ టెంపుల్ నిర్వాహకులు

వరంగల్ కల్చరల్, జూలై 14 : వరంగల్ ఇస్కాన్ దేవాలయం ఆధ్వర్యంలో సోమవారం మధ్యాహ్నం హనుమకొండ, వరంగల్ జంట నగరాల్లో జగన్నాథ రథయాత్రను నిర్వహిస్తున్నట్లు ఇస్కాన్ టెంపుల్ కోఆర్డినేటర్ ధమేశ్వర ధర్మేంద్రదాస్, భూపావన హరినామదాస్ తెలిపారు. ఆదివారం ఇస్కాన్ టెంపుల్‌లో జరిగిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఏటా నగరంలో జగన్నాథ రథయాత్ర వైభవంగా నిర్వహిస్తున్నామని, సోమవారం హనుమకొండ పబ్లిక్‌గార్డెన్ నుంచి రథయాత్ర ప్రారంభమై చౌరస్తా, అలంకార్, ములుగురోడ్, ఎంజీఎం, పోచమ్మమైదాన్ మీదుగా తిరిగి ఎంజీఎం, వెంకటేశ్వర గార్డెన్ వరకు యాత్ర సాగుతుందన్నారు. రథయాత్రలో భక్తులకు ప్రసాదాలు, తాగునీరు అందజేస్తామని, హరినామ సంకీర్తనతో రోడ్లపై రంగోళీలు వేస్తూ జగన్నాథ రథయాత్ర శోభాయమానంగా కొనసాగుతుందని వరంగల్ ట్రైసిటీ ప్రజలు ఇందులో పాల్గొనాలని వారు కోరారు.

తల్లీ, కూతురు పట్ల అసభ్య ప్రవర్తన

▸▸ నిందితుడిపై ఫోక్సో, ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు

వరంగల్ క్రైం, జూలై 14: తల్లీ, కూతురు పట్ల అసభ్యంగా ప్రవర్తించి కులం పేరుతో దుర్భాషలాడిన బి.శ్రీధర్ అనే వ్యక్తిపై ఫోక్సో, ఎస్సీ, ఎస్టీ కేసు నమోదైన సంఘటన కాకతీయ యూనివర్సిటీ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్‌ఐ రవిందర్ తెలిపిన ప్రకారం.. స్టేషన్ పరిధిలోని యాదవనగర్‌లో శ్రీధర్ కుటుంబంతోపాటు బాధితులు నివాసం ఉంటున్నారు. వీరితో ఉన్న పరిచయాన్ని అవకాశంగా తీసుకున్న శ్రీధర్ ఆదివారం రాత్రి బాధితుల ఇంటికి వెళ్లి తలుపుకొట్టాడు. తలుపు తీసిన తల్లితో పాటు ఆమె కూతురు పట్ల శ్రీధర్ అసభ్యంగా ప్రవర్తించాడు. శ్రీధర్‌ను వాళ్లు మందలించే ప్రయత్నం చేయగా, అసభ్యంగా ప్రవర్తించడంతో పాటు కులం పేరుతో దూషించాడు. బాధిత మహిళ కేయూ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు శ్రీధర్‌పై ఫోక్సో, ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్‌ఐ రవిందర్ తెలిపారు.

నా భర్తను బతికించండి

▸▸ వరంగల్‌కు చెందిన ఓ వికలాంగురాలి వేడుకోలు

▸▸ బ్రెయిన్ స్ట్రోక్‌తో మంచానికే పరిమితమైన భర్త

▸▸ భారంగా మారిన ఇద్దరు పిల్లల ఆలనాపాలనా



భర్త ప్రాణాలు కాపాడాలని వేడుకుంటున్న వికలాంగురాలు శ్రీలత, బ్రెయిన్ స్ట్రోక్‌తో బాధపడుతున్న రామకృష్ణ

వరంగల్ సిటీ, జూలై 14 : బ్రెయిన్ స్ట్రోక్‌తో బాధపడుతున్న భర్త ఓ వైపు.. ఇద్దరు చిన్నారుల ఆలనాపాలనా మరో వైపు.. కూలి పనులు చేసుకునే ఆకుటుంబంలో అనుకోని ఘటనలు తీవ్ర భారాన్ని మోపాయి. వికలాంగురాలు అయిన ఆ ఇల్లాలిని దిక్కుతోచని స్థితిలోకి నెట్టాయి. ఆపరేషన్ చేస్తే కానీ భర్త బతకడంటూ చనిపోతాడని వైద్యులు స్పష్టం చేయడంతో ఇప్పుడామె ఆపన్న హస్తాల కోసం ఎదురు చూస్తోంది. తన భర్త ప్రాణాలను కాపాడాలని దాతలను వేడుకుంటోంది. హనుమకొండ జిల్లా ఉరుగొండ గ్రామానికి చెందిన శ్రీలత వికలాంగురాలు.. వరంగల్ నగరం ఏనుమాముల ఎన్టీఆర్ నగర్‌కు చెందిన గుండా రామకృష్ణను ప్రేమించింది. వారిద్దరూ 2017లో ప్రేమ వివాహం చేసుకోగా వారికి ఒక కూతురు, ఒక కుమారుడు జన్మించారు. ఓ హోటల్ పనిచేస్తూ గుండ రామకృష్ణ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ క్రమంలో ఒక రోజు తల నొప్పి వస్తుందని చెప్పడంతో రామకృష్ణను ఓ ప్రయివేట్ హాస్పటల్‌లో చేర్పించారు. వైద్యులు పరీక్షలు నిర్వహించి బ్రెయిన్ స్ట్రోక్ అని చెప్పడంతో రామకృష్ణ తండ్రి యాదగిరి, ఆయన సోదరుడు కృష్ణ కలిసి తెలిసిన వాళ్ల వద్ద అప్పుగా తీసుకువచ్చి రూ.8లక్షల వరకు ఖర్చు చేసి ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో ఆపరేషన్ చేయించారు. కానీ వారు తెచ్చిన అప్పులు తీర్చే పరిస్థితి లేక, కుమారుడు రామకృష్ణ అనారోగ్యం బారిన పడటం, కోడలు శ్రీలత వికలాంగురాలు కావడంతో మనోవేదనకు గురైన రామకృష్ణ తండ్రి యాదగిరి నెలన్నర క్రితం రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు.

అయితే ప్రస్తుతం రామకృష్ణ ఆరోగ్యం అంత గా బాగోకపోవడంతో వైద్యులు మరో వారం రోజుల్లో మళ్లీ రామకృష్ణకు ఆపరేషన్ చేయాలని లేదంటే ప్రాణానికే ప్రమాదమని చెప్పారు. కానీ ఇప్పటికే అప్పులపాలైన తనకు మళ్లీ ఆపరేషన్ చేయించేందుకు చేతిలో డబ్బులు లేవని, తన ఇద్దరు పిల్లలకు తిండి కూడా పెట్టలేని పరిస్థితిలో ఉన్నానని, వికలాంగురాలైన తన బాధను అర్థం చేసుకుని దాతలు సాయం చేయాలని శ్రీలత కోరుతోంది. ఈ క్రమంలో 'ఆంధ్రజ్యోతి' వరంగల్ కార్యాలయానికి వచ్చిన ఆమె తన గోడు వెళ్లబోసుకుంది. ఉండడానికి ఇల్లు లేక కిరాయి ఇంట్లో ఉన్న తన కుటుంబం ఆర్థిక ఇబ్బందులతో ఉన్నట్లు వాపోయింది. అయిన వాళ్లను కలిసినా ఎవరు దగ్గరకు రానివ్వడంలేదని, తన భర్త ప్రాణాపాయ స్థితిలో ఉండడంతో ఇద్దరు పిల్లలను చూసుకునే పరిస్థితి లేకుండా పోయిందని దాతలు ముందుకు వచ్చి తన భర్త ప్రాణాలు కాపాడాలని వేడుకుంటోంది. సాయం చేయాలను కునేవారు గుండ రామకృష్ణ అకౌంట్ నెంబరు 063012010002862, ఐఎఫ్‌ఎస్‌సీ కోడ్ యూబీఐ ఎన్ 0806307, ఫోన్‌పే నెంబరు 8897266948కు సాయం అందించాలని వేడుకుంటోంది.

పోషకాలే కాదు.. లాభాలూ అధికమే..

దశాబ్ద కాలంగా బొప్పాయి తినే అలవాటు గణనీయంగా పెరుగుతోంది. అందులో అత్యధిక పోషకాలు ఉండడం, అంతే కాకుండా డయాబెటిక్ బాధితులుకూడా తినవచ్చని డాక్టర్లు సూచిస్తుండటంతో మార్కెట్‌లో డిమాండ్ అధికమైంది. ప్రస్తుతం జనగామ జిల్లా పాలకుర్తి మండలం కోతులబాదు, మల్లంపల్లి, చెన్నూరు, విస్నూరు గ్రామాల్లో రైతులు బొప్పాయి పంటను సాగు చేస్తూ గణనీయంగా లాభాలు గడిస్తున్నారు. ప్రభుత్వం సైతం రైతులకు డ్రిప్ పరికరాలతో పాటు మల్చింగ్‌కు సబ్సిడీ అందిస్తూ ప్రోత్సహిస్తోంది. ఈ నేపథ్యంలో ఒక ఎకరా బొప్పాయి సాగు చేయాలంటే ఎంత పెట్టుబడి అవుతుంది.. ఎంత లాభం వస్తుంది.. ఎలా సాగు చేయాలి.. తదితర అంశాలపై ఈ కథనంలో తెలుసుకుందాం..

▸▸ బొప్పాయి సాగుతో అనేక ప్రయోజనాలు

▸▸ ఎకరాకు రూ.60వేల పెట్టుబడి.. రూ.2.50లక్షల రాబడి

▸▸ నికరంగా రూ.1.90లక్షల లాభం

▸▸ ఒక్కసారి నాటితే మూడేళ్లవరకు దిగుబడి

▸▸ మల్చింగ్, డ్రిప్ పరికరాలకు ప్రభుత్వ సబ్సిడీ

▸▸ ఇప్పుడిప్పుడే ఆసక్తి చూపుతున్న రైతులు


పాలకుర్తి మండలం కోతులబాదులో సాగు చేస్తున్న బొప్పాయి పంట



పాలకుర్తి, జూలై 14 : సీజన్‌తో సంబంధం లేకుండా ఏడాది పొడవునా లభిస్తూ శరీరానికి కావాల్సిన అన్ని రకాల పోషకాలను అందిస్తుంది బొప్పాయి. అందుకే ఈ పండును దేవదూతగా పిలుస్తారు. ఈ పండు తినేవాళ్లకే కాకుండా పండించిన వాళ్లకు కూడా అధిక లాభాలు వస్తున్నాయి. దీంతో జిల్లాలో రైతులు సాగుపై ఇప్పుడిప్పుడే ఆసక్తి చూపుతున్నారు. బిందుసేద్యం, మల్చింగ్ విధానాలు అలంబిస్తూ ఈపంటను సాగు చేస్తున్నారు. బొప్పాయి ఉష్ణమండల పంట అయినప్పటికీ అధిక ఉష్ణోగ్రతను తట్టుకోలేదు, అదేవిధంగా చలిని కూడా తట్టుకోలేదు. వేసవిలో 38 డిగ్రీల సెల్సియస్ వరకు బాగా పెరుగుతుంది. అంతకంటే ఎక్కువగా ఉన్నట్లయితే మొక్క పెరుగదల తగ్గడం, పూత మరియు పిందె రాలడం జరుగుతుంది. నీరు నిలువని సారవంతమైన ఎర్ర చెక్క నేలలు, మధ్యరకం నల్ల నేలలు అనుకూలం. నీరు నిలిచే నేలలు అధిక చౌడు, అమ్ల భూములు సాగుకు పనికి రావు.

ఆంధ్రప్రదేశ్ నుంచి మొక్కలు తెచ్చి..

విశాఖపట్టణం, రాజమండ్రి సమీపంలోని రావులపాలెం ప్రాంతంలో మొక్కలు లభిస్తాయి. ప్రస్తుతం రెడ్‌లేబుల్ 786 రకం ఎక్కువగా రైతులు సాగుచేస్తున్నారు. ఇతర రకాలు పూసా మెజిస్టి, పూసా డెలిషియస్, సన్‌రోస్ సోలో కూర్గ్ హనీడ్యు లాంటి రకాలున్నాయి. ఎకరానికి 1000 మొక్కలు నాటాలి. ఒక్క మొక్కకు రూ.18 ఖర్చు అవుతుంది. విత్తనాలను బీజామృతంతో విత్తన శుద్ధి చేసిన తర్వాత ట్రైకోడెర్మావిరిడి 10 గ్రాములు, 1 కిలో గ్రాముల సుడోమోనస్, 10 గ్రాముల జీవ శిలీంద్ర నాశినులను విత్తనాలకు పట్టించి 30 నిమిషాల వరకు నీడలో ఆరబెట్టాలి.

సాగు విధానం..

మొక్క నాటినప్పటి నుంచి నాలుగు నెలల కొకసారి మట్టిని ఎగదోస్తూ 10 కిలోల పశువుల పేడ, ఇతర సేంద్రీయ ఎరువులను వేస్తూ ఉండాలి. ఆ తర్వాత బెడ్ లాగా చేస్తే వేరు వ్యవస్థ బాగా వృద్ధి చెందుతుంది. ప్రతీ పదిహేను రోజులకు ఒకసారి పంచగవ్య 30 లీటర్లు, అదేస్థాయి నీటిలో కలిపి మొక్కలపై పిచికారి చేయాలి. వేస్ట్ డీకంపోజర్, ద్రవ, జీవామృతం ప్రతీ 15 రోజులకు ఒకసారి ఒకదాని తర్వాత ఒకటి మార్చి మొక్క మొదట్లో భూమి తడిసేలా పోయాలి. అయితే మొదటి రెండు నెలల్లో మొక్కకు ఐదు లీటర్ల చొప్పున మూడు నుంచి నాలుగు నెలల్లో పది లీటర్ల చొప్పున ఆ తర్వాత ఐదు నెలల నుంచి 20 లీటర్ల చొప్పున పోయాలి. ఈ విధంగా సేంద్రియ ఎరువులు మాత్రమే వాడాలి. స్ప్రింక్లర్ల ద్వారా నీటిని అందించాలి. దీంతో మొక్క ఆరోగ్యవంతంగా పెరిగి వైరస్ తెగుళ్లను తట్టుకుంటుంది.

నీటి తడులు..

బొప్పాయి మొక్కల్లో నీటి యాజమాన్యం చాలా ముఖ్యం. కాలువల ద్వారా నీరు పారిస్తే వర్షపు నీరు మొక్కల మొదట్లో నిలిచి వేరు కుళ్లు తెగులు వచ్చి మొక్క చనిపోయే ప్రమాదం ఉంటుంది. అదేవిధంగా మొక్క మొదలుకు నీరు తగిలినట్లయితే కాండానికి కుళ్లు తెగులు సోకుతుంది. అందువల్ల పిల్ల పాదులు తయారు చేసి నీరు పారించాలి. డ్రిప్ పద్ధతిలో నీరు పెడితే అధిక దిగుబడి పొందవచ్చు. భూమిలో తేమను బట్టి ప్రతీ రెండు నుంచి మూడు రోజులకు ఒకసారి నీరు అందించాలి.

పెట్టుబడి.. ఆదాయం..

ఎకరాకు 1500 మొక్కలు నాటాలి. నాటిన ఎనిమిది నెలలకు మొదటి కాపు వస్తుంది. అప్పటి నుంచి మూడేళ్ల వరకు వరుసగా దిగుబడి వస్తుంది. రెండు నెలలకి ఒక కోత చొప్పున ఏడాదిలో ఆరు కోతలు వస్తాయి. ఒక్కో కోతకు ఎకరాకు 4 టన్నుల వరకు దిగుబడి వస్తుంది. ఎకరాకు రూ. 60 వేల వరకు పెట్టుబడి అవుతుంది. మొక్కలకు రూ. 18 వేలు, ఎరువులు, కూలీలు, కోతలకు రూ. 40 నుంచి రూ. 45 వేల వరకు ఖర్చు అవుతుంది. ప్రస్తుత మార్కెట్లో టన్ను బొప్పాయి ధర రూ.10 వేలు ఉంది. ఈ లెక్కన మొత్తం 25 టన్నుల దిగుబడి వచ్చినా రూ. 2.50 లక్షలు ఆదాయం వస్తుంది. ఇందులో రూ. 60 వేలు పెట్టబడి పోను రూ. 1.90 లక్షల లాభం వస్తుంది.. ఏ ఇతర పంటల్లోనూ ఇంత ఆశాజనకంగా ఆదాయం ఉండదు. అందువల్ల రైతులు బొప్పాయి సాగు వైపు మొగ్గు చూపుతున్నారు.

బొప్పాయిలో లాభాలున్నాయి..

ఏనుగు వెంకట్‌రెడ్డి, కోతులబాదు



మొదటి సారి విశాఖపట్టణం నుంచి మొక్కలు తీసకువచ్చాను. ఈసారి హైదరాబాద్ నుంచి రూ.18వేలు ఖర్చు చేసి 1500 మొక్కలు తెచ్చాను. ఎకరం భూమిలో బొప్పాయి పంటను సాగుచేశాను. ఈ పంట సాగులో లాభాలు అధికంగా ఉన్నాయి. పాలకుర్తి చుట్టు గ్రామాల నుంచి అనేక మంది పంట చేను వద్దకు వచ్చి కొనుగోలు చేస్తున్నారు. కష్టం కూడా అదే తరహాలోనే ఉంటుంది.

రైతులు ఆసక్తి చూపుతున్నారు..

డీఎస్ లత, ఉద్యానవన శాఖ జిల్లా అధికారి, జనగామ



బొప్పాయి పంట సాగుతో రైతులు ఆర్థికంగా ఎదగవచ్చు. ఈ పంట ఒక్క సారి సాగు చేస్తే రెండు నుంచి మూడు సంవత్సరాలు ఉంటుంది. ప్రభుత్వం డ్రిప్, మల్చింగ్‌కు సబ్సిడీ ఇస్తుంది. వైరస్ సోకకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలి. ఆకులపై వైరస్ సోకితే వాటిని తొలగించాలి. మార్కెట్‌లో టన్నుకు రూ. 10 వేలు ధర పలుకుతోంది. ఎకరానికి 60 టన్నులు దిగుబడి వస్తుంది. జనగామ జిల్లాలో గత ఏడాది 40 ఎకరాలు సాగుచేయగా, ఈసారి మరో 5 ఎకరాలు పెరిగింది. రైతులు ఇప్పుడిప్పుడే ఆసక్తి చూపిస్తున్నారు.

జనరల్ బోగీలు పెంపు

▸▸ విశాఖ వైపు వెళ్లే ఎక్స్‌ప్రెస్ రైళ్లకు అవకాశం

▸▸ బల్లార్ష వైపు వెళ్లే ప్రయాణికులకు నిరాశ

కాజీపేట, జూలై 14: పలు ఎక్స్‌ప్రెస్ రైళ్లకు జనరల్ బోగీలు పెంచాలని ప్రయాణికుల డిమాండ్ పరిగణలోకి తీసుకున్న రైల్వే ఉన్నతాధికారులు.. ఎట్టకేలకు సానుకూలంగా స్పందించారు. కానీ కేవలం విశాఖ వైపు వెళ్లు రైళ్లకు మాత్రమే పెంచి బల్లార్ష వైపు వెళ్లే రైళ్లకు మాత్రం జనరల్ బోగీలు పెంచకపోవడంతో ప్రయాణికులకు నిరాశ మిగిల్చింది. జనరల్ బోగీలు పెంచిన రైళ్ల వివరాలు ఇలా ఉన్నాయి.

హైదరాబాద్ - విశాఖపట్నం (12728) గోదావరి ఎక్స్‌ప్రెస్‌కు రెండు జనరల్ సెకండ్ క్లాస్ బోగీలు నవంబర్ 11 నుంచి, విశాఖపట్నం - హైదరాబాద్‌కు వెళ్లు (12727) గోదావరి ఎక్స్‌ప్రెస్‌కు రెండు జనరల్ సెకండ్‌క్లాస్ బోగీలు నవంబర్ 10 నుంచి, సికింద్రాబాద్-భువనేశ్వర్(17016) విశాఖ ఎక్స్‌ప్రెస్ రెండు జనరల్ సెకండ్ క్లాస్ బోగీలు నవంబర్ 14 నుంచి, భువనేశ్వర్ - సికింద్రాబాద్ (17015) విశాఖ ఎక్స్‌ప్రెస్‌కు రెండు జనరల్ సెకండ్ క్లాస్ బోగీలు నవంబర్ 16 నుంచి పెంచుతున్నట్లు రైల్వే అధికారులు ఆదేశాలు జారీచేశారు. ఇవే కాకుండా సింహపురి, చార్మినార్, కాకినాడ షిర్డీ, కాకినాడ ఎల్‌టీటీఈ, మచిలీపట్నం,.ధర్మవరం, ఎక్స్‌ప్రెస్ రైళ్లకు ఒక బోగీని పెంచారు.

బల్లార్ష ప్రయాణికులకు నిరాశే..

సికింద్రాబాద్ డివిజన్‌లో బల్లార్ష వైపు వెళ్లే దాదాపు అన్ని రైళ్లు ప్రయాణికులతో కిక్కిరిసిపోతుంటాయి. ఈ వైపు వెళ్లే రైళ్లలో వారణాసి, ధానాపూర్, యశ్వంతాపూర్ గోరఖ్‌పూర్ వీక్లీ ఎక్స్‌ప్రెస్, దక్షిణ్ ఎక్స్‌ప్రెస్, తెలంగాణ ఎక్స్‌ప్రెస్‌లలో కాలు పెట్టే వీలుండదు. కొంతమంది మరుగుదొడ్లలో, బోగీల మెట్లవద్ద కూర్చుని ప్రయాణం చేయాల్సిన పరిస్థితి ఉంటుంది. కాజీపేట జంక్షన్‌లో కేవలం రెండు నిమిషాల హాల్టింగ్ ఉండటంతో తాగునీరుకోసం, ఆహారపదార్థాల కోసం దిగిన ప్రయాణికులు మళ్లీ రైలెక్కే క్రమంలో జరిగిన ప్రమాదంలో ఎంతోమంది ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఉన్నాయి. అంతటి రద్దీ వున్న రైళ్లలో జనరల్ బోగీలు పెంచకపోవడంతో రైల్వేఅధికారులు తీవ్ర విమర్శలకు గురువుతున్నారు. ఇప్పటికైనా బల్లార్ష వైపు వెళ్లే రైళ్లలో జనరల్ బోగీలు పెంచాలని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు.

కత్తిపోట్ల దాడిలో నిందితుడి అరెస్టు

వర్ధన్నపేట, జూలై 14 : కత్తిపోట్ల దాడిలో ఇద్దరిని గాయపర్చిన నిందితుడిని ఆదివారం వర్ధన్నపేట పోలీసులు అరెస్టు చేశారు. ఎస్సై ప్రవీణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. వర్ధన్నపేట పట్టణంలో గురువారం రాత్రి భారతీయుడు-2 సినిమా చూస్తున్న కళ్లెం విజయ్‌పై ఊర కృష్ణ అనే వ్యక్తి దాడి చేస్తున్న క్రమంలో విజయ్ బంధువు గడ్డం రాజ్‌కుమార్ అడ్డుకుకోవడంతో ఆయనకు కూడా గాయాలయ్యాయి. ఈ సంఘటనలో నిందితుడైన ఊర కృష్ణను ఆదివారం సాయంత్రం వర్ధన్నపేట మండలంలోని ఉప్పరపెల్లి క్రాస్ రోడ్డు వద్ద అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు ఎస్సై ప్రవీణ్‌కుమార్ తెలిపారు.

వర్సిటీ ప్రహరీ నిర్మాణానికి అధికారులతో కమిటీ

▸▸ ల్యాండ్స్ సర్వేలో క్షేత్రస్థాయిలో ఇబ్బందులపై చర్చ

▸▸ పనులను పరిశీలించిన వర్సిటీ, రెవెన్యూ అధికారులు


ల్యాండ్ సర్వే, వర్సిటీ ప్రహరీ గోడ పనులను పరిశీలిస్తున్న రిజిస్ట్రార్ మల్లారెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారులు

కేయూ క్యాంపస్, జూలై 14: కాకతీయ యూనివర్సిటీ చుట్టూ ప్రహరీ నిర్మాణ పనులు, వర్సిటీ ల్యాండ్ సర్వేలో స్థాయిలో ఇబ్బందులను పరిష్కరించి పనులు శరవేగంగా పూర్తి చేసేందుకు కేయూ ఇన్‌చార్జి వీసీ వాకాటి కరుణ ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.మల్లారెడ్డి కమిటీ ఏర్పాటు చేశారు. జిల్లా రెవెన్యూ అధికారులు, వర్సిటీ ఉన్నతాధికారులతో కలిసి ఏర్పాటు చేసిన కమిటీ బాధ్యులు ఆదివారం వర్సిటీ ప్రహరీ నిర్మాణ పనులు, ల్యాండ్ సర్వే పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.మల్లారెడ్డి, డెవలప్‌మెంట్ ఆఫీసర్ ప్రొఫెసర్ ఎస్.వాసుదేవారెడ్డి క్యాంపస్‌లోని కుమార్‌పల్లి, గుండ్ల సింగారం, కో ఎడ్యుకేషన్ ఇంజనీరింగ్ కళాశాలతో పాటు తదితర ప్రాంతాల్లో పరిశీలించారు. క్షేత్రస్థాయిలో ఇబ్బందులను గుర్తించి పనులు పూర్తిచేసి ప్రహరీని నిర్మించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ల్యాండ్ సర్వే, ప్రహరీ గోడ కమిటీ నియామకం

వర్సిటీ ల్యాండ్ సర్వే, ప్రహరీ గోడ కమిటీలో కేయూ సోషల్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ తాళ్లపల్లి మనోహర్, బిల్డింగ్ డివిజన్ పూర్వ అభివృద్ధి అధికారి ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం, క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బానోతు సురేశ్‌లాల్, కేయూ లీగల్ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎం.శ్రీనివాస్, డీవో ఎస్.వాసుదేవారెడ్డి, వర్సిటీ ఇంజనీర్ పి.రామయ్య, బిల్డింగ్ డివిజన్ సూపరింటెండెంట్‌ను కన్వీనర్‌గా ఎం.సునీల్‌కుమార్‌ను నియమించినట్లు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.మల్లారెడ్డి తెలిపారు.

పేదల వైద్యంపై పట్టింపేది?!

(5వ పేజీ తరువాయి)

విభాగం హెడ్‌గా ఉన్న వైద్యుడు కాళోజీ హెల్త్ వర్సిటీలోకి డిప్యూటేషన్‌పై వెళ్లారు. మిగిలిన మూడు పోస్టులు ఖాళీగాఉండగా, ఇటీవలే ఒక వైద్యుడిని కాంట్రాక్టుపై విధుల్లోకి తీసుకున్నారు. ఏదైనా ప్రమాదాలు జరిగినప్పుడు కేసులు ఎక్కువగా వస్తే ఇబ్బంది పడాల్సి వస్తోందని రోగులు పేర్కొంటున్నారు. మొత్తంగా ఎంజీఎం, కేఎంసీ సూపర్ స్పెషాలిటీ అస్పత్రుల్లో 43మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లు, 24మంది అసోసియేట్ ప్రొఫెసర్లు అవసరం ఉంది. అలాగే ఇటీవలే జరిగిన బదిలీల్లో ఎంజీఎం నుంచి 34మంది బదిలీపై వెళితే ఎంజీఎంకు గురువారం వరకు కేవలం ఇద్దరిని మాత్రమే కేటాయించారు. దీంతో పెద్దాస్పత్రిలో వైద్యులు కొరత తీవ్రంగా వేధిస్తోంది. ఫలితంగా రోగులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని దేవుడిపై భారం వేయాల్సిన దుస్థితి నెలకొంది.

పాలకులు చూడరా?

ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి ఇద్దరు మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటికీ ఇప్పటివరకు ఎంజీఎం అస్పత్రి అభివృద్ధి, సౌకర్యాలపై సమీక్ష కూడా నిర్వహించకపోవటంతో కొంతమంది వైద్యులు డ్యూటీలు చేయకుండానే ప్రవేటు ప్రాక్టీస్‌కు పరిమితం అవుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టి ఎంజీఎంను ప్రక్షాళన చేయాలని ప్రజలు కోరుతున్నారు. వైద్యుల నియామకంతోపాటు అస్పత్రికి కావాల్సిన ఇన్ఫ్రాస్ట్రక్చర్, టెస్టులకు కావాల్సిన కిట్లు, కెమికల్స్, రోగులకు సరిపడా మందులను ఎంజీఎంకు అందించాలని ప్రజలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

ఉరివేసుకుని బాలిక ఆత్మహత్య


అభినయ మృతదేహం

కాజీపేట, జూలై 14: ఇంట్లో ఎవరూలేని సమయంలో ఓ బాలిక ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది.. కాజీపేట ఇన్‌స్పెక్టర్ వై.సుధాకర్‌రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కాజీపేట దర్గాకు చెందిన అంబాల రాజశేఖర్‌కు కూతురు అంబాల అభినయ(12) స్థానికంగా వుండే ఓ ప్రైవేట్ పాఠశాలలో 7వ తరగతి చదువుతోంది. రాజశేఖర్ నిట్‌లో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నాడు. ఆదివారం విధుల నిమిత్తం డ్యూటీకి వెళ్లారు. అతడి భార్య రేణుక మార్కెట్‌కు వెళ్లి వచ్చేసరికి అభినయ ఇంట్లో ఫ్యానుకు చీరతో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. కుటంబసభ్యుల సమాచారం మేరకు పోలీసులు ఘటనాస్థలికి వెళ్లి వివరాలు సేకరించారు. మృతురాలి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. బాలిక ఎందుకు ఆత్మహత్యకు పాల్పడిందో ఎవరికీ అంతుబట్టడంలేదు. పోలీసులు అన్ని కోణాల్లో విచారణ చేస్తున్నట్లు తెలుస్తోంది.

బస్సుల కోసం ప్రయాణికుల ఇక్కట్లు


హనుమకొండ బస్‌స్టేషన్‌లో బస్సుల కోసం ఎదురుచూస్తున్న ప్రయాణికులు

బాలసముద్రం, జూలై 14: హనుమకొండ ఆర్టీసీ బస్టాండులో ప్రయాణికులకు సరిపడా బస్సులు లేకపోవడంతో ఆదివారం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. హైదరాబాద్, మహబూబాబాద్, కరీంనగర్, భూపాలపల్లి, ఏటూరునాగారం రూట్లలో వెళ్లే ప్రయాణికులకు బస్సులు లేకపోవడంతో గంటల తరబడిబస్ స్టేషన్‌లో వేచి చూశారు. వచ్చిన బస్సుల్లో ఎక్కువ మంది ప్రయాణించడంతో బస్సులు రద్దీగా వెళ్లడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. బస్సులు ఎక్కేటప్పుడు మహిళలు గొడవపడిన సందర్భం నెలకొంది.

పుష్కరకాలం తర్వాత మోక్షం

పంచాయతీరాజ్ శాఖలో ఎట్టకేలకు బదిలీలు

ఉమ్మడి వరంగల్ జిల్లాలో 5వేల మంది ఉద్యోగులు



హనుమకొండ, జూలై 14 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగుల బదిలీకి ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో పంచాయతీరాజ్ ఉద్యోగుల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. పుష్కరకాలం తర్వాత బదిలీల భాగ్యం లభిస్తునందుకు వారు ఒకింత సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. 2012లో పీఆర్ ఉద్యోగుల బదిలీలు జరిగాయి. ఆ తర్వాత ఇప్పుడు పన్నెండేళ్లకు బదిలీలకు మోక్షం లభించడంతో చాలా మందికి స్థానచలనం కలుగనున్నది. ఈ బదిలీల ప్రక్రియ కొందరు ఉద్యోగుల్లో మోదాన్ని, మరికొందరి ఉద్యోగుల్లో ఖేదాన్ని కలిస్తోంది. ప్రధానంగా జిల్లా కేంద్రాల్లో తిష్టవేసిన ఉద్యోగులు ఎక్కువగా ఆందోళన చెందుతున్నారు. ఏ దూర ప్రాంతానికి బదిలీ అవుతామోనని కలవరపడుతున్నారు.

2018లో బదిలీలకు బ్రేక్

వాస్తవానికి బదిలీ నిబంధనలు అందరి ఉద్యోగులతోపాటు పంచాయతీరాజ్ ఉద్యోగులకూ వర్తిస్తాయి. కానీ 2018లో ఇతర శాఖల్లోని ఉద్యోగుల బదిలీలు జరిగినా.. పంచాయతీరాజ్ శాఖకు వచ్చేసరికి స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నాయన్న కారణంతో బదిలీలను చేపట్టలేదు. సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు పూర్తయ్యేసరికి బదిలీ పుణ్యకాలం కాస్తగడిచిపోయింది. దీంతో ఎక్కడివారు అక్కడే ఉండాల్సి వచ్చింది. లోక్‌సభ ఎన్నికలకు ముందు గత ఫిబ్రవరిలో బదిలీ అయిన పీఆర్ అధికారులు మినహా జిల్లా పరిషత్, మండల ప్రజా పరిషత్ కార్యాలయాల సిబ్బంది జిల్లాపంచాయతీ ఉద్యోగులు, జడ్పీ, మండల పరిషత్ పాఠశాలల్లోని బోధనేతర సిబ్బందిని పంచాయతీరాజ్ ఉద్యోగులు మిషన్ భగీరథ, పీఆర్ ఇంజనీరింగ్ విభాగాల్లోనూ కొందరు పీఆర్ ఉద్యోగుల బదిలీలు జరుగనున్నాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఐదువేల మందికిపైగా పీఆర్ ఉద్యోగులు ఉన్నారు.

కొత్త జడ్పీల ఏర్పాటుతో..

2016లో కొత్తగా జిల్లాలు ఏర్పడ్డాయి. ఆ మేరకు 2019లో జిల్లాకు ఒకటి చొప్పున కొత్త జిల్లా పరిషత్తులు ఏర్పడ్డాయి. ఈ లెక్కన వరంగల్, హనుమకొండ, జనగామ, మహబూబాబాద్, ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలకు కొత్తగా జిల్లా పరిషత్తులు అందుబాటులోకి వచ్చాయి. వీటిలో వరంగల్ జిల్లా పరిషత్ కార్యాలయం ప్రస్తుతం ఉన్న భవనంలోనే కొనసాగుతుండగా, హనుమకొండ జిల్లా పరిషత్తును ఇదే కార్యాలయం ఆవరణలోనే ఏర్పాటు చేశారు. కొత్తగా ఏర్పాటైన జిల్లా పరిషత్తులకు కొత్తగా ఉద్యోగులను నియమించకుండా ఆర్డర్ టు సర్వ్ కింద ఉన్న ఉద్యోగులతోనే ఆయా చోట్ల పోస్టింగ్ ఇచ్చి సర్దుబాటుచేశారు. దీంతో అప్పటి వరకు హనుమకొండ జిల్లా కేంద్రంలోని పూర్వ వరంగల్ జిల్లా పరిషత్ కార్యాలయంలో పని చేస్తున్న ఉద్యోగులంతా ఆరు జిల్లాలకు చెల్లాచెదురయ్యారు. తాజాగా వీరందరూ ఇప్పుడు బదిలీలు అర్హులు. నాలుగో తరగతి ఉద్యోగులు, రికార్డు అసిస్టెంట్, టైపిస్టు, సూపరింటెండెంట్, మండల పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు ఇలా పీఆర్ ఉద్యోగులకు సంబంధించి అన్ని కేటగిరీల వారీగా జాబితాను ఆయా శాఖల అధికారులు తయారు చేశారు.

జాబితా ప్రదర్శన

నాలుగేళ్ల పాటు ఒకే చోట పనిచేస్తున్న ఉద్యోగుల జాబితాను తయారు చేసి ఈ నెల 8న సోమవారం జిల్లా పరిషత్, మండల ప్రజాపరిషత్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, మిషన్ భగీరథ తదితర కార్యాలయాల్లో ప్రదర్శించారు. బదిలీ అయ్యే ఉద్యోగులంతా ఈనెల 9 నుంచి 12వ తేదీ వరకు ఆప్షన్స్ ఇచ్చుకోవాల్సి ఉంటుంది. వీటిని పరిశీలించి నిబంధనల మేరకు బదిలీలను చేపడతారు. ఈ ప్రక్రియ ఈనెల 20వ తేదీన ముగుస్తుంది.

40 శాతం మించకుండా..

ఒకే చోట మూడేళ్లు దాటిన వారిలో 40 శాతం మందికి స్థానచలనం కలగనుండడంతో ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా జిల్లా కేంద్రాల్లో పని చేస్తున్నవారు తీవ్ర కలవరానికి లోనవుతున్నారు. బదిలీలను తప్పించుకునేందుకు మార్గాలను అన్వేషిస్తున్నారు. ఇప్పటికే కొందరు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నట్టు తప్పుడు పత్రాలతో మినహాయింపు పొందేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చాలాకాలంగా పని చేస్తున్న ఉద్యోగులు మాత్రం కొత్త చోటుకు వేళ్లేందుకు ఉత్సాహం చూపిస్తున్నారు.

ఫిబ్రవరిలోనే..

లోకసభ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఈ యేడు ఫిబ్రవరిలో బదిలీ అయిన వారిని ఈ తాజా బదిలీల నుంచి మినహాయించారు. అప్పుడు సీఈవోలు, డీఆర్‌డీవోలు, అడిషనల్ డీఆర్‌డీవోలు, డీపీవోలు బదిలీ అయ్యారు. సొంత జిల్లాల్లో పని చేస్తున్నవారితో పాటు మూడేళ్లకుపైగా ఒకే చోట పనిచేస్తున్న అధికారులను బదిలీ చేయాలని ఎన్నికల కమిషన్ ఆదేశించింది. ఈ మేరకు ఆరు జిల్లా పరిషత్తుల అధికారులకు స్థాన చలనం కలిగింది.

బదిలీల ఫీవర్

ఉద్యోగుల్లో బదిలీల జ్వరం పట్టుకున్నది. తాము పని చేస్తున్న చోటు నుంచి ఎక్కడికి స్థాన చలనం జరుగుతోందనన్న భయం పట్టుకున్నది. ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగుల సాధారణ బదిలీలకు అవకాశం కల్పిస్తూ ఈనెల 3వ తేదీన ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో ఈ నెల 5తేదీ నుంచి బదిలీ ప్రక్రియను ప్రభుత్వ శాఖలు మొదలు పెట్టాయి. ఉద్యోగుల సాధారణ బదిలీలపై ఉన్న నిషేధాన్ని ఈనెల 20వ తేదీ వరకు సడలిస్తూ.. నిర్దేశించిన షెడ్యూల్ లోగా అన్ని ఉద్యోగుల బదిలీల ప్రక్రియను పూర్తి చేయాలని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఉత్తర్వులకు అనుగుణంగా ప్రభుత్వ శాఖలు విడివిడిగా బదిలీ మార్గదర్శకాలను విడుదల చేసింది. బదిలీలకు సంబంధించిన రోజువారీ షెడ్యూల్‌ను సైతం రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసింది.

గ్రామాభివృద్ధికి నిధులు మంజూరు చేయండి

ఎమ్మెల్యే కడియంను కోరిన కృష్ణాజీగూడెం గ్రామస్థులు


ఎమ్మెల్యే కడియంను కలిసిన కృష్ణాజీగూడెం గ్రామస్థులు

చిలుపూర్, జూలై 14 : గ్రామ సమగ్రాభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కృష్ణాజీగూడెం గ్రామస్థులు ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కోరారు. ఆదివారం స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు ఎర్రబెల్లి చేరాలు, మారపాక ఇస్సాకల నేతృత్వంలో హన్మకొండకు తరలివెళ్ళారు. ఎమ్మెల్యే కడియంను ఆయన నివాసంలో కలిసి గ్రామంలో నెలకొన్న సమస్యలను వివరించారు. ప్రధానంగా ఎస్సీకాలనీలో సీసీరోడ్లు, డ్రైయినేజీలు, ఎస్సీ కమ్యూనిటీ హాల్ తదితర అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరగా, ఆయన సానుకూలంగా స్పందించారు. వారిలో మారపాక అజయ్, వెంకటస్వామి, ఎర్రబెల్లి ఆనందం, కొమురయ్య, మారపాక రాజేశ్వరి, రేణుక, అయిలమ్మ, కోమల, కొమురమ్మ, రాజమ్మ, స్వరూప పాల్గొన్నారు.

విద్యుత్ సెక్షన్ ఏర్పాటు చేయాలని వినతి..

లింగాలఘణపురం: వడ్డిచర్ల సబ్‌స్టేషన్‌లో అదనంగా విద్యుత్ సెక్షన్‌ను ఏర్పాటు చేయాలని కోరుతూ ఎమ్మెల్యే కడియం శ్రీహరికి రైతులు వినతిపత్రం అందజేశారు. ఆదివారం వారు ఎమ్మెల్యేను కలిసి లింగాలఘణపురం మండలంలోని 21 గ్రామపంచాయతీలకు కలిపి మండల కేంద్రంలో ఒకే ఒక్క సెక్షన్ కార్యాలయం ఉండటం వల్ల ఇబ్బంది అవుతోందని వివరించారు. దీంతో ఎమ్మెల్యే వెంటనే అధికారులతో మాట్లాడి సెక్షన్ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వినతి పత్రం అందజేసినవారిలో వడ్డిచర్ల మాజీ సర్పంచ్ కడారు కృష్ణ, లింగాలఘణపురం ప్యాక్స్ మాజీ వైస్ చైర్మన్ దూసరి సోమనర్సయ్య తదితరులు ఉన్నారు.

ప్రకృతి ఒడిలో వనభోజనాలు


వనభోజనాల్లో పాల్గొన్న కొడకండ్ల గ్రామస్థులు

కొడకండ్ల, జూలై 14 : ఆషాఢమాసం సందర్భంగా మండలకేంద్రంలోని పలు కుల సంఘాల వారు ఆదివారం వనభోజనాలకు వెళ్ళారు. ప్రకృతి ఒడిలో పంటపొలాల మధ్య చిన్నా పెద్దా కలిసి పండుగలా జరుపుకున్నారు.

44 ఏళ్ల తర్వాత ఆత్మీయ సమ్మేళనం



బచ్చన్నపేటలో కలుసుకున్న 1978-80 నాటి ఇంటర్ బ్యాచ్ విద్యార్థులు

బచ్చన్నపేట, జూలై 14: చేర్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1978-80లో ఇంటర్ చదివిన విద్యార్థులు ఆదివారం బచ్చన్నపేటలోని ఓ ఫంక్షన్ హాలులో ఆదివారం కలుసుకున్నారు. 44 సంవత్సరాల తరువాత ఒకచోట చేరి నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. వివిధ ప్రాంతాల్లో ఉద్యోగులు, వ్యాపారులుగా, వైద్యులుగా స్థిరపడిన దాదాపు 50 మంది కలుసుకొని సేవ కార్యక్రమాల కోసం ఒక వేదిక ఏర్పాటు చేసుకోవాలని నిర్ణయించారు. కార్యక్రమంలో ఈదులకంటి ప్రతాప్‌రెడ్డి, శంకర్, నర్సిరెడ్డి, ప్రభాకర్, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నెల్లుట్లలో పూర్వ విద్యార్థుల సిల్వర్‌జూబ్లీ వేడుకలు


నెల్లుట్లలో సిల్వర్‌జూబ్లీ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

లింగాలఘణపురం, జూలై14: నెల్లుట్ల జడ్పీహైస్కూల్ 1998-99 బ్యాచ్‌కు చెందిన పూర్వవిద్యార్థులు ఆదివారం సిల్వర్‌జూబ్లీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువులు నెల్లుట్ల రవీందర్‌రావు, రెహమాన్, వరూధిని, లీలావతిలను సన్మానించారు. శివరామకృష్ణ, సుధాకర్, వేణు, ఉమారాణి, కృష్ణవేణి, మంజుల, ప్రేమలత, సంధ్య, సుమలత తదితరులు పాల్గొన్నారు.



WANTED
★ నవోదయ కోచింగ్ సెంటర్‌లో Non-Teaching Staff కావలెను. లేడీ వార్డెన్, లేడీ వంట మనిషి కావలెను. పూర్తిగా హాస్టల్‌లో ఉండే వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. భీమారం, హన్మకొండ. సం.ప్ర။ 9963203554
AJW-188426

HOUSE FOR SALE
★ HNK కుమార్‌పల్లి-గుడిబండల్‌లో ఇ.నెం.3-7-274, G+2 ఫస్ట్‌ఫ్లోర్ 2 రూములు+పైన డుప్లెక్స్ కలిగిన 55 గజాల ఇల్లు అమ్మబడును. సం.ప్ర။ 6300944241
AJW-3918

WANTED
★ హాస్పిటల్‌లో పని చేయుటకు బయోటెక్నాలజీ, MLT, DMLT ల్యాబ్ టెక్నీషియన్ కావలెను. రాజాజీ కాలనీ, హన్మకొండ. సం.ప్ర။ 9989510003
AJW-188429

KUDA PLOTS కు EMI సిస్టమ్
★ హన్మకొండకు దగ్గరలో కమలాపూర్ నుండి పరకాల 100 ఫీట్ల రోడ్‌కు 15 ఎకరాలలో KUDA PLOTS నెలకు 10,000/- EMI ద్వారా పొందండి. సం.ప్ర။ 9666864866
AJW-188425

WANTED TEACHERS
★ To Teach Hindi : III-VIII, Phy, Sci : VIII & IX, Maths : IX & X, Spoken Eng, PET, Study Hours Trs, EM Background Standard High School, Kashibugga, Warangal. Cont : 7680873344, 8522066699, 8522077799
AJW-188432

అడ్మిషన్లకై సంప్రదించండి
★ M.P.H.W (నర్సింగ్) (M/F), 2) ల్యాబ్ టెక్నీషియన్, 3) ఆపరేషన్, అనస్థీషియా టెక్నీషియన్, 4) ఆప్తాల్మిక్, ఆప్టోమెట్రీ, రేడియోగ్రఫీ. విద్యార్హత : SSC, Inter డిగ్రీపాస్ మరియు ఫెయిల్. సం.ప్ర။ 9177631014
AJ W-188416

WANTED
★ వరంగల్ అండర్ బ్రిడ్జి దగ్గర ఉన్న పద్మశాలీ పరిణయ పరిచయవేదికలో వివాహములు కుదిరించే విషయములో సహకరించుచు పనిచేయుటకు స్త్రీ కావలెను. లోకల్ వారికి ప్రాధాన్యత. Ph: 9440170497
AJH-378

CHANGE OF NAME
★ I, DUMMATI ANJAIAH (Old Name), H.No.7-1-249, Laxmipuram, Near New Bust Stand, Hanamkonda, Town & Dist-506001, T.S. have changed my name as DOMMATI ANJAIAH (New Name) S/o. DOMMATI CHANDRAIAH for all purposes.
AJW-5712

సెక్యూరిటీ గార్డ్స్ & సూపర్‌వైజర్స్ కావలెను
★ హన్మకొండ, వరంగల్ లోకల్‌లో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ మరియు సూపర్‌వైజర్స్ అర్జెంటుగా కావలెను. జీతం : 12000-15000, 8గం॥, 12గం॥ల డ్యూటీలు కలవు. సం.ప్ర။ 9000463426
AJW-188433

భద్రకాళీ వాటర్ ప్రూఫింగ్
★ వర్షాకాలంలో స్లాబ్, సైడ్ గోడ, వాటర్ ట్యాంక్, బాత్‌రూమ్, ఓపెన్ టెర్రస్, బాల్కనీ, బిల్డింగ్ లీకేజీ సమస్యలను కెమికల్స్ ద్వారా టెక్నికల్ వర్కర్స్‌తో 100% గ్యారంటీతో అరికట్టబడును. ఫోన్ : 7989775119
AJH-001998

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించబడు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ప్రకటనల కొరకు సంప్రదించండి
హన్మకొండ
9985400013
8978510273
వరంగల్
9985406150
9985408173
జనగామ
9866431354
మహబూబాబాద్
9985418040
తొర్రూర్
9985418040
నర్సంపేట
9985418040
భూపాలపల్లి
9985401232
పరకాల
9985401232

అత్యవసర సేవలు అందని ద్రాక్షేనా?

- జిల్లాలో 5 మండలాలకు 108 వాహనాలు కరువు
- రోడ్డు ప్రమాద బాధితులకు అందని సేవలు
- ప్రాణాలు కోల్పోతున్న క్షతగాత్రులు
- మండలానికోటి ఏర్పాటు చేయాలంటున్న ప్రజలు
- ప్రభుత్వానికి నివేదించామంటున్న అధికారులు



నర్మెట, జూలై 14: జిల్లాలో 108 అంబులెన్స్ సేవలు పూర్తిస్థాయిలో అందడం లేదు. ప్రాణపాయ స్థితిలో ఉన్నవారిని సరైన సమయంలో ఆస్పత్రికి తరలించడానికి వాహనాలు అందుబాటులో ఉండడంలేదు. ఫలితంగా రోగులు, ప్రమాద బాధితులకు అవస్థలు తప్పడం లేదు. ఎమర్జెన్సీ సమయంలో ట్రీట్‌మెంట్ కోసం 108కు కాల్ చేస్తే ఇన్‌టైంలో అంబులెన్స్‌లు రావడం లేదు. 108కి ఫోన్ చేసిన 15 నుంచి 20 నిముషాల్లో అంబులెన్స్ వస్తుందని అధికారులు చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో పరిస్థితి వేరేలా ఉంది. 12 మండలాలకు కేవలం ఎనిమిది వాహనాలు మాత్రమే ఉండడంతో అవసరమైన చోటికి సకాలంలో చేరుకోవడం లేదు. ఫలితంగా రోడ్డు ప్రమాద బాధితులు కొన్ని సందర్భాల్లో ప్రాణాలు సైతం కోల్పోతున్నారు. ఇటీవల నర్మెట మండలంలోని అమ్మాపురం, కన్నెబోయినగూడెం, హన్మంతాపూర్ గ్రామాల్లో పలు ప్రమాదాలు జరగగా 108 వాహనాలు ఆలస్యంగా రావడంతో బాధితులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కొందరు అంబులెన్స్ కోసం ఎదురు చూసి చివరికి ప్రైవేట్ వాహనాల్లో ఆస్పత్రికి తరలించారు. కన్నెబోయినగూడెం గ్రామంలో ఇటీవల ఓ మహిళ రోడ్డు ప్రమాదంలో గాయపడగా గ్రామస్థులు 108కు ఫోన్ చేస్తే వాహనం దగ్గర్లో లేదని, రావడం ఆలస్యమవుతుందని చెప్పడంతో వారు ప్రైవేట్ వాహనంలో ఆస్పత్రికి తరలిస్తుండగా మధ్యలోనే మృతి చెందిందని గ్రామస్థులు తెలిపారు.

జిల్లాలో ఉన్నది 8 వాహనాలే..

జిల్లాలో కేవలం 8 మాత్రమే 108 అంబులెన్స్‌లు ఉన్నాయి. జిల్లాలోని 12 మండలాలకు గాను 7 కేవలం మండలాల్లోనే 108 సేవలు అందుబాటులో ఉన్నాయి. మిగతా 5 మండలాలకు వాహనాలు లేవు. ఆ ఐదు మండలాలు కూడా గ్రామీణ ప్రాంతాలు కావడంతో 108 సేవలు అందక క్షతగాత్రులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జనగామ, దేవరుప్పుల, కొడకండ్ల, పాలకుర్తి, జఫర్‌గడ్, స్టేషన్‌ఘన్‌పూర్, రఘునాథ్‌పల్లి మండలాల్లో 108 సేవలు అందుబాటులో ఉండగా, ఎంసీహెచ్ ఆస్పత్రిలో నవజాత శిశువులకు సేవలందించడానికి ఒక వాహనాన్ని అదనంగా వినియోగిస్తున్నారు. ఇక నర్మెట, చిలుపూరు, తరిగొప్పుల, బచ్చన్నపేట, లింగాలఘణపురం మండలాల్లో అంబులెన్స్‌లు అసలే లేక ఆయా మండలాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నర్మెట, చిలుపూరు, తరిగొప్పుల మండలాల్లో ఎక్కువగా తండాలు ఉన్నాయి. మారుమూల గ్రామాలు కావడంతో ప్రమాదాలు జరిగినప్పుడు 108 వాహనాల రాక ఆలస్యమవుతోంది. అత్యవసర సేవలు అందకపోవడంతో పలువురు మృతి చెందిన సందర్భాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ప్రతీ మండలానికి ఒక 108 వాహనాన్ని కేటాయించాలని ప్రజలు కోరుతున్నారు.

జిల్లాకు 15 వాహనాలు కేటాయించాలి..

రోడ్డు ప్రమాదాలు, డెలివరీలు, గుండెపోటు, పక్షవాతం తీవ్ర అనారోగ్యం ఇలా అత్యవసర ట్రీట్‌మెంట్ కోసం 108కి కాల్‌చేస్తే అంబులెన్స్ సకాలంలో రావడం లేదు. జిల్లాలో 12 మండలాలకు ఉన్నవి ఎనిమిది వాహనాలే. అందులో ఒకటి చిన్నపిల్లల వైద్య సేవలకు వినియోగిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సేవలు అందించడానికి అవి ఏ మూలలకు సరిపోవడం లేదు. ఒక్కో అంబులెన్స్ అనేక ప్రాంతాలను కవర్ చేయాల్సి వస్తోంది. జిల్లాలో కనీసం 15 అంబులెన్స్‌లు ఉంటే మెరుగైన వైద్య సేవలు అందే అవకాశం ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

అంబులెన్స్ రావడం ఆలస్యం అవుతోంది..

కంతి రాజలింగం, మాజీ సర్పంచ్, కన్నెబోయినగూడెం



అత్యవసర వైద్య సేవలు అందించే 108 అంబులెన్స్ గ్రామాలకు రావడం ఆలస్యమవుతోంది. మా గ్రామంలో ఇటీవల ఓ మహిళకు రోడ్డు ప్రమాదం జరగగా 108కు ఫోన్ చేస్తే ఆలస్యం అవుతుందని చెప్పారు. దీంతో ప్రైవేట్ వాహనంలో ఆస్పత్రికి తరలిస్తుండగా మధ్యలోనే మృతి చెందింది. అందువల్ల మండలానికి ఒకటి చొప్పున వాహనాలను కేటాయించాలి.

సమస్యను పై అధికారులకు తెలియజేశాం..

ఎం. శ్రీనివాస్, జిల్లా మేనేజర్

జిల్లా వ్యాప్తంగా అత్యవసర వైద్య సేవల కోసం 108కు ఫోన్ చేసిన వెంటనే సేవలు అందిస్తున్నాం. వాహనం లేని మండలాల్లో సమీప ప్రాంతాల నుంచి పంపిస్తున్నాం. పక్క మండలం నుంచి వాహనం రావడం కొంత ఆలస్యం అవుతోంది. 108 వాహన సేవలు లేని మండలాల వివరాలను పై అధికారులకు తెలియజేశాం.

సాధ్యమైనంతవరకు సత్వర సేవలు అందిస్తున్నాం..

హరీష్‌రాజ్, డీఎంహెచ్‌వో



జిల్లాలో ఉన్న 8 అంబులెన్స్‌లతో అత్యవసర వైద్య సేవలు అందిస్తున్నాం. ఫోన్ కాల్ వచ్చిన వెంటనే స్పందిస్తూ సంఘటన స్థలానికి కొద్ది నిముషాల్లోనే చేరుకునేలా చర్యలు తీసుకుంటున్నాం. మండలానికి ఒక 108 వాహనం కావాలనే డిమాండ్ ప్రజల నుంచి ఉంది. ఆ దిశగా చర్యలు తీసుకుంటాం. ఈ విషయం ఇప్పటికే పై అధికారుల దృష్టికి తీసుకెళ్లాం.

రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలి

ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ జంగా రాఘవరెడ్డి


టేకులగూడెంలో మాట్లాడుతున్న జంగా రాఘవరెడ్డి

మడికొండ, జూలై 14: రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించాల్సిన అవసరం ఉందని రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి సూచించారు. గ్రేటర్ వరంగల్ 64వ డివిజన్ టేకులగూడెంలోని తన ఫామ్‌హౌస్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశానికి అన్నం పెట్టే రైతన్న రుణం తీర్చుకోవడానికి రైతు బిడ్డగా మంచి అవకాశం లభించడంపై ఆనందంగా ఉందన్నారు. ఇందుకు సీఎం రేవంత్‌రెడ్డికి, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావుకు ధన్యవాదాలు తెలిపారు. తాను డీసీసీబీ చైర్మన్‌గా పని చేసినపుడు వరంగల్ జిల్లా రైతాంగం మేలు కోసం ఎంతగా కృషి చేశానో అందరికీ తెలుసన్నారు. అభివృద్ధి అంటే అద్దాల మేడలు, రంగుల గోడలు కాదని, వాటితో ప్రజలకు, రైతన్నలకు ఎలాంటి ప్రయోజనం ఉండదని అన్నారు. దేశానికి వెన్నుముక అయిన రైతన్న పండించిన పంటకు కనీస మద్దతు ధర లభించినపుడే సరైన భరోసా అని తెలిపారు.

రాష్ట్రంలో ప్యాడీ ఎక్కువగా వస్తోందని, దాని నుంచి ఇతర పంటలకు మారాల్సిన అవసరం ఉందని వ్యవసాయ నిపుణులు సూచిస్తున్నారని రాఘవరెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ భూములు, వాతావరణం ఆయిల్‌మ్ సాగుకు అనుకూలం కాబట్టి ఆయిల్‌పామ్ సాగు చేయడంవల్ల రైతులకు లాభదాయకంగా ఉంటుందన్నారు. రాష్ట్రంలో 12 లక్షల హెక్టార్లలో ఆయిల్‌పామ్‌లను సాగు చేయడం రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ లక్ష్యంగా పెట్టుకుందని స్పష్టం చేశారు. నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్ ఓపి కింద బడ్జెట్‌లో కేంద్రం వాటాను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఆయిల్ పామ్‌కు టన్నుకు కనీస గ్యారెంటీ ధర రూ.18000 అందించాలని, ఆయిల్ పామ్‌కు బిందు సేద్యంపై సూచిక ధరను పెంచాలని, జీఎస్టీతో అదనంగా రైతుపై ఎకరానికి రూ.3500 భారం పడుతున్నందున ఆయిల్‌పామ్ సాగుకు ప్రోత్సాహకాల కింద ఇచ్చే పరికరాలకు జీఎస్టీ నుంచి తప్పించాలని కేంద్రానికి లేఖ రాస్తామని తెలిపారు. అలాగే తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో పని చేస్తున్న కంపెనీల పని తీరును క్షేత్రస్థాయిలో సందర్శించి లోటు పాట్లను సరిదిద్ది ఆయిల్‌పామ్ రైతాంగాన్ని ఆదుకునేందుకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉమ్మడి పది జిల్లాల్లో అవగాహన సదస్సులు నిర్వహించి ఆయిల్‌పామ్ సాగుపై రైతుల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు క్షేత్రస్థాయిలో పర్యటిస్తామని తెలిపారు. అందులో భాగంగా మొదట జనగామ జిల్లా నర్మెట ప్రాంతంలో ఉన్న ఆయిల్‌పామ్ సాగు, ఫ్యాక్టరీల పని తీరుపై ఆయా శాఖల అధికారులతో కలిసి పర్యటిస్తామని జంగా రాఘవరెడ్డి తెలిపారు.

జంగాను కలిసిన కాంగ్రెస్ నాయకులు

నర్మెట/జఫర్‌గడ్: జంగా రాఘవరెడ్డిని ఆదివారం మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ నక్కల గట్టయ్య, సీనియర్ నాయకుడు సారాబు మధు, నాయకులు గోపగోని నరేష్, కన్నెబోయిన రామకృష్ణ, బుస అంజయ్య, ముక్కెర రాజేష్, గొట్టె రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా జఫర్‌గడ్ మండలానికి చెందిన కాంగ్రెస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి ఎడ్ల వెంకటయ్య జంగాను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతో పాటు నాయకులు టేకుమట్ల ఐలయ్య, చల్ల రాజు, ఎడ్ల రమేశ్, సుమన్ ఉన్నారు.

పల్లెల్లో శ్రమదానం


సముద్రాలలో శ్మశానవాటికకు వెళ్ళే మార్గంలో మొరం పోస్తున్న రైతులు

స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 14 : మండలంలోని సముద్రాలలో ఇటీవల కురిసిన వర్షాలకు బురదమయమైన అంతర్గత రోడ్డును సమీప పొలాల చెందిన రైతులు శ్రమదానం చేపట్టి బాగు చేసుకున్నారు. స్థానిక ప్రభుత్వ పాఠశాల నుంచి శ్మశానవాటికకు వెళ్ళే మార్గంలో బురదమయం కావడంతో పాటు, నడవడానికి సైతం ఇబ్బందిగా తయారైంది. ఈ విషయంలో పలువురు గ్రామస్థులు సంబంధిత అధికారులకు విన్నవించినప్పటికీ ప్రయోజనం లేకపోవడంతో గ్రామానికి చెందిన తాడెం వెంకన్న, చెరిపెల్లి కిష్టయ్య, అఖిల్, అశోక్, రాజు, గుండె యాదగిరి, రమేష్ అనే రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. ట్రాక్టర్‌తో మొరం తెప్పించి తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. దీంతో గ్రామస్థులు వారిని అభినందించారు.

ముళ్ల చెట్ల తొలగింపు..

జఫర్‌గడ్: మండలంలోని కూనూరు నుంచి కాజీపేటకు వెళ్లే రోడ్డుకు ఇరువైపులా దట్టంగా పెరిగిన ముళ్ల కంపను ఆదివారం బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు శ్రమదానంతో తొలగించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు కోరుకొప్పుల నాగేశ్ గౌడ్ మాట్లాడుతూ కూనూరు నుంచి హన్మకొండకు వెళ్లే రోడ్డుతో పాటు గర్మిళ్లపల్లి, తిడుగు మీదుగా జఫర్‌గడ్‌కు వెళ్లే బీటీ రోడ్డు సైతం దెబ్బతినడంతో ప్రజలు ఇక్కట్లకు గురవుతున్నారన్నారు. దీనిపై ఎమ్మెల్యే స్పందించి మరమ్మతు చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ, బీజేవైఎం నాయకులు చాపర్తి అశోక్, బుచ్చయ్య, పోతోజు భరత్, వేముల నాగరాజు, రాకేశ్, కొండోజు సందీప్, గడ్డం శ్రీకాంత్, భరత్‌కుమార్, కోట ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ పునరుద్ధరణ చర్యలు

లింగాలఘణపురం, జూలై14: వనపర్తిలో డబుల్ ఫీడర్ కలిగిన విద్యుత్ స్తంభాలను గుర్తించిన అధికారులు దిద్దుబాటు చర్యలు చేపట్టారు. గ్రామంలో డబుల్ ఫీడర్ స్తంభం ఎక్కి ఒకరు మృత్యువాత పడిన నేపథ్యంలో గ్రామంలో ఇబ్బడి ముబ్బడిగా ఉన్న లైన్లను తొలగిస్తూ అవసరమైన చోట కొత్త స్తంభాలను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఏడీఈ అనిల్‌కుమార్, ఇంచార్జీ ఏఈ ప్రభావతి పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

బచ్చన్నపేట, జూలై 14: మండలంలోని కొన్నె గ్రామంలో ఆదివారం ద్యాగరి యాదగిరి అనే వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందగా, అంత్యక్రియల కోసం అదే గ్రామానికి చెందిన సామాజిక సేవకుడు కోడూరు శివకుమార్ గౌడ్ స్పందించి రూ. 5 వేలు ఆర్థిక సహాయం అందించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు.

అసత్య ప్రచారం చేసిన వ్యక్తులపై ఫిర్యాదు


దేవరుప్పులలో ఏఎస్సై సదానందంకు ఫిర్యాదు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

దేవరుప్పుల/కొడకండ్ల, జూలై 14: మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుపై సోషల్‌మీడియాలో అసత్య ఆరోపణలు చేసిన వ్యక్తులపై దేవరుప్పుల పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం బీఆర్ఎస్ నాయకులు ఫిర్యాదు చేశారు. పాలకుర్తి నియోజకవర్గం వ్యాట్సాప్ గ్రూపులో కాసర్ల రవీందర్, ఇతర గ్రూపుల్లో కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ యూత్ అధ్యక్షుడు ధరావత్ రాజేష్‌నాయక్ రెండు రోజులుగా పోస్టులు పెడుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎర్రబెల్లి దయాకర్ రావు అమెరికా వెళ్తున్నారని తప్పుడు వార్తలు సృష్టించి వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని పేర్కొన్నారు. వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పార్టీ నాయకులు చింత రవి, లకావత్ లాలూనాయక్, నడిదె రాజిరెడ్డి, కారుపోతుల ప్రశాంత్, గాదరి శ్రీకాంత్, చింత పరుశరాములు, చింత నరేందర్, ఎల్లబోయిన మహేష్ యాదవ్ తదితరులు ఏఎస్సై సదానందంకు ఫిర్యాదు అందజేశారు.

అదేవిధంగా రెండు రోజుల నుంచి పాలకుర్తి నియోజకవర్గం మేధావుల వాట్సప్ గ్రూప్, మన పాలకుర్తి ప్రజావేదిక, రాయపర్తి, వరంగల్ వాట్సప్ గ్రూప్‌లలో ఎర్రబెల్లిపై తప్పుడు ప్రచారం చేస్తున్నాడని ఆరోపిస్తూ పెండ్యాల వంశీకృష్ణపై కొడకండ్ల మండల బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు దేశగాని సతీష్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎర్రబెల్లి దయాకర్‌రావు అమెరికా వెళ్ళిపోతాడని వంశీకృష్ణ తప్పుడు ప్రచారం చేస్తున్నాడని అన్నారు. ఫిర్యాదు చేసినవారిలో బీఆర్ఎస్ నాయకులు కుంచం హరీష్, ఎండి షన్ను, రణధీర్, సునీల్, సాయి, మంగ్యా, సంపత్ తదితరులు ఉన్నారు.

డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించాలి

రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ విజయ్‌చందర్‌రెడ్డి

సుబేదారి, జూలై 14: డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే తమ సంస్థ లక్ష్యమని హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పెసరు విజయ్‌చందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం హనుమకొండ సుబేదారిలోని జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ పాలక వర్గ సమావేశంలో ప్రభు త్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న డ్రగ్స్ రహిత సమాజం కోసం రెడ్ క్రాస్ సంస్థ ద్వారా ప్రతీ పాఠశాల, కళాశాలలో అవగాహన సదస్సు లు నిర్వహించాలని సంస్థ నిర్ణయించింది. ఈ సందర్భంగా విజయ్‌చందర్‌రెడ్డి మాట్లాడుతూ.. యువత భావితరాలకు ఆదర్శంగా నిలువాలంటే డ్రగ్స్‌కు బానిస కాకుండా నవ యువ సమాజాన్ని నిర్మించాలని అన్నారు. దేశ భవిష్యత్ యువతపై, విద్యార్థులపై ఆధారపడి ఉందని చెప్పారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉం డాలని తెలిపారు. అనంతరం రెడ్ క్రాస్ సొసైటీ పాలక వర్గ సభ్యు డు డాక్టర్ కె.సుధాకర్‌రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో హనుమకొండ రెడ్ క్రాస్‌సొసైటీ వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణగౌడ్, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, రాష్ట్ర మేనేజింగ్ కమిటీ సభ్యులు ఈవీ శ్రీనివాస్ రావు, జిల్లా పాలక వర్గ సభ్యులు పుల్లూరు వేణుగోపాల్, డాక్టర్ మాగంటి శేషుమాధవ్, డాక్టర్ సుధాకర్‌రెడ్డి, డాక్టర్ హెచ్. సంధ్యారాణి, చెన్నమనేని జయశ్రీ పాల్గొన్నారు.

మిన్నంటిన రోదనలు

- వాజేడులో విషాదఛాయలు
- రోడ్డు ప్రమాదంలో నలుగురి మృతితో కంటతడి పెట్టిన గ్రామస్థులు
- ముగిసిన సత్యనారాయణరాజు, సత్యవతి, నాగరాజు అంత్యక్రియలు



నాగరాజు మృతదేహం వద్ద కుటుంబ సభ్యులు - సత్యనారాయణ, సత్యవతి మృతదేహాల వద్ద రోదిస్తున్న బంధువులు

వాజేడు, జూలై 14: ఊరంతా విషణ్ణ వదనంలోకి వెళ్లింది. ఏటూగాగారం వద్ద శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదం వాజేడు వాసులకు కంటతడి పెట్టిస్తోంది. ఈ దుర్ఘటనలో ఏకంగా నలుగురు మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఒకే కుటుంబంలో తల్లిదండ్రులు, కూతురు దుర్మరణం పాలుకావడం, ఇదే గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ కూడా కానరానిలోకాలకు వెళ్లడం తీవ్రంగా కలచివేసింది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్నవరం శివారు కోడడ నుంచి పుట్టింటికి వచ్చిన తమ కూతురు సాగి అనితను వాజేడు మండల కేంద్రానికి చెందిన కాకర్లపూడి సత్యనారాయణరాజు, సత్యవతి దంపతులు బస్సు ఎక్కించేందుకు బయల్దేరారు. ఇందుకు వాజేడుకు చెందిన తండి నాగరాజు ఆటోను కిరాయికి మాట్లాడుకున్నారు. సత్యనారాయణరాజు, సత్యవతి, అనిత ఆటో ఎక్కగా డ్రైవర్ నాగరాజు ఇదే గ్రామానికి చెందిన యువకుడు అంజిరెడ్డిని తోడుగా తీసుకెళ్లాడు. డ్రైవర్ సహా నలుగురు ఆటోలో బయల్దేరగా ఏటూరునాగారం శివారు హైవే స్ట్రీట్ వద్ద ఘోర ప్రమాదం జరిగింది. రోడ్డుకు అడ్డంగా ఉన్న గేదె కళేబరాన్ని తప్పించబోయిన ఆటో డ్రైవర్.. అదే సమయంలో హైదరాబాద్ నుంచి ఛత్తీస్‌గఢ్‌కు వెళ్తున్న కంటైనర్ లారీని ఢీకొన్నాడు. దీంతో ఆటో డ్రైవర్ నాగరాజుతోపాటు సత్యనారాయణ, సత్యవతి దంపతులు అక్కడికక్కడే మృతి చెందారు. వీరి కూతురు అనితతోపాటు ఆటోలో ఉన్న యువకుడు అంజిరెడ్డి తీవ్రంగా గాయపడ్డారు. వీరిని వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ అనిత కూడా మృతి చెందింది.

కన్నీరుమున్నీరు..

రోడ్డు ప్రమాదంలో ఒక్కసారిగా నలుగురు మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్థుల రోదనలు మిన్నంటాయి. ఏటూరునాగారం సామాజిక ఆస్పత్రిలోని పోస్టుమార్టం కేంద్రం నుంచి సత్యనారాయణరాజు, సత్యవతి, నాగరాజు మృతదేహాలను వాజేడుకు తీసుకురాగా ప్రతి ఒక్కరూ కన్నీరుమున్నీరయ్యారు. సత్యనారాయణరాజు దంపతుల మృతదేహాలకు స్థానిక శ్మశాన వాటికలో బంధువులు అంత్యక్రియలు నిర్వహించారు. వీరి కూతురు సాగి అనిత మృతదేహన్ని వరంగల్ ఎంజీఎం ఆస్పత్రి మార్చురీ నుంచే ఆమె అత్తగారి ఊరు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్నవరం శివారు కోడాడకు ఆదివారం తరలించారు. డ్రైవరు నాగరాజు మృతదేహనికి వాజేడులో అంత్యక్రియలు జరిగాయి.

నాయకుడిని కోల్పోయిన సీపీఎం

రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన కాకర్లపూడి సత్యనారయణరాజు సీపీఎం మండల కార్యదర్శిగా కొనసాగారు. వయో భారంతో కొంతకాలంగా పార్టీ కార్యకలాపాలకు ఆయన దూరంగా ఉంటున్నారు. ఆయన మరణ వార్తను తెలుసుకున్న సీపీఎం రాష్ట్ర నాయకులు బండారు రవికుమార్, సూడి కృష్ణారెడ్డి, ఉమ్మడి ఖమ్మం మాజీ డీసీసీబీ చైర్మన్ యలమంచిలి రవికుమార్, ములుగు జిల్లా సీపీఎం నాయకులు తుమ్మల వెంకటరెడ్డి, ఎంబీ నర్సారెడ్డి, బ్రహ్మాచారి, తిలక్, రత్నం రాజేందర్, రఘుపతిరావు, ఎండీ దావూద్ తరలివచ్చారు. సత్యనారాయణరాజు మృతదేహంపై పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు. ఆయన మరణంలో పార్టీకి, పేద ప్రజలకు తీరనిలోటని అన్నారు.

కుటుంబమంతా..

సత్యనారాయణరాజు, సత్యవతి దంపతులకు ఏకైక సంతానం అనిత. ఆమెకు కుమారుడు, కూతురు ఉన్నారు. గత ఏడాది కూతురి వివాహం చేశారు. భర్త సాగి సత్యనారాయణరాజు ఇటీవల అనారోగ్య బారిన పడి ఇప్పుడిప్పుడే కోలోకుంటున్నాడు. రోడ్డు ప్రమాదంలో ఒకేసారి ముగ్గురు మృతి చెందడంతో కాకర్లపూడి సత్యనారాయణరాజు కుటుంబమంతా తుడిచిపెట్టుకుపోవడం వాజేడు వాసులను కలచివేస్తోంది.

చేతికి అందిన కొడుకు అనంతలోకాలకు..

రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ఆటో డ్రైవరు తలండి నాగరాజు మృతితో ఆ కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. నాగరాజు చిన్నప్పుడే తండ్రి అనారోగ్యంతో మృతిచెందాడు. తల్లి వెంకటలక్ష్మి కూలి పనులు చేస్తూ ఇద్దరు కొడుకులను పోషించుకుంది. నాగరాజు తొమ్మిదోతరగతి వరకు చదివి తల్లికి ఆసరా ఉందామని ఆటో డ్రైవర్‌గా మారాడు. అతడి తమ్ముడు ఏడో తరగతి వరకు చదువుకున్నాడు. ప్రస్తుతం కూలి పనులకు వెళ్తున్నాడు. అన్నీ తానై చూసుకుంటాడునుకున్న పెద్ద కొడుకు మృతి చెందడంతో తల్లి కన్నీరుమున్నీరవుతోంది.